నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
శనివారం | జనవరి 13, 2024 | www.navatelangana.com

అంత్యక్రియలకు ఆర్థిక సాయం



నవతెలంగాణ రాజాపూర్

రాజాపూర్ మండలంలోని అగ్రహారం పొట్లపల్లి గ్రామానికి చెందిన, సాకలి యాదయ్య ఆకస్మికంగా మృతి చెందడంతో, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తెలుసుకొని స్థానిక ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి గారికి తెలిపారు. వారికే వెంటనే స్పందించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం ప్రకటించి అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం 5000, రూపాయలు ఆర్థిక సహాయాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా అందించారు, ఈ కార్యక్రమంలో సంజీవ రెడ్డి, శ్రీశైలం,మహమ్మద్,లక్ష్మయ్య, యాదగిరి, గురవయ్య, బాలయ్య, అంజయ్య, పాల్గొన్నారు.

ఘనంగా యాదయ్య గౌడ్ ప్రథమ వర్ధంతి

నవతెలంగాణ- రాజాపూర్

రాజాపూర్ మండలంలోని దొండ్లపల్లి గ్రామంలో శుక్రవారం కీ"శే. కట్టమీది యాదయ్య గౌడ్ ప్రథమ వర్ధంతి నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి బీఆర్ఎస్ యువనేత శ్రీ చింపోడ్ అభిమన్యు రెడ్డి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు యువసేన కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ఆర్టీసీ ఉచిత ప్రయాణమే 'మేలు'

- కూలీలకు మేలు చేకూర్చే.. ఆర్టీసీ
- ఉపాధికోసం ప్రయాణం
- ప్రయాణంలో మహిళా కూలీలే అధికం
- బస్సుల్లో పెరిగిన రద్దీ

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఆర్టీసీ ఉచిత ప్రయాణంపై ఎన్ని విమిర్శలు వచ్చినా.. సామాన్య ప్రజలకు మేలు చేకూర్చేలా ఉంది.మహిళలకు ఉచిత ప్రయాణం ఇచ్చిన తర్వాత బస్సుల్లో రద్దీ పెరిగిందని పురుషులకు బస్సుల్లో సీట్లు దొరకడం లేదని బస్సు స్టేజీల దగ్గర ఆగడం లేదన్న విమర్శలు అనేకం వస్తున్నాయి.అయినా...మహిళలకు ఉచిత ప్రయాణం వల్ల సామాన్య ప్రజలు, కూలీలకు న్యాయం జరుగుతోంది. ముఖ్యంగా భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కూలీలు అధికంగా ఉచితంగా ప్రయాణం చేస్తున్నారు. ఇటుకు, ఇసుకు, సిమెంటు, కంకర స్టీల్ తధర వాటిని మహిళలే తరలించాల్సింది. ఇక ఉప్పరి పనులల్లో మహిళలే మాలు అందించాల్సింది. వీరంతా పెద్ద నగరాలకు గ్రామాలనుంచే రావాల్సింది. నాగర్‌కర్నూల్, గద్వాల, మహబూబ్‌నగర్, నారాయణపేట వనపర్తి వంటి జిల్లా కేంద్రాలల్లో జరిగే నిర్మాణ రంగ పనులకు చుట్టు పక్క గ్రామాల్లో ఉండే కూలీలు ఆర్టీసి బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేస్తున్నారు. జడ్చర్ల మండలం బావాషిపల్లి నుంచి ప్రతిరోజు 100 మహిళా కూలీలు జిల్లా కేంద్రానికి వస్తారు. ప్రతి రోజు జిల్లాలకు వేలాది మంది వచ్చి కూలీ పనులు చేసి తిరిగి సొంత గూటికి చేరకుంటారు. వీరంతా ఉచిత ప్రయాణం కావడంతో కూలీ డబ్బులు ఇతర ఖర్చుల కోసం ఉపయోగ





పడుతున్నాయని కూలీలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. తెల్కపల్లి మండలం తాళ్లపల్లి, కార్వంగ, నాగర్‌కర్నూల్ మండలం పుల్జాల, వెంకటాపూర్ గగ్గలపల్లి తాడూరు మండలం గుంతకోడూరు, యాదిరెడ్డిపల్లి తధితర గ్రామాల నుండి వేలాది మంది కూలీలు సొంత గ్రామాల నుంచి ఉచితంగా ప్రయాణంతో కూలీ కోసం వస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళలకు ఉచిత ప్రయాణం సామాన్యులు, పేదలకు, కూలీలకు బాగా ఉపయోగ పడుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

పెరిగిన రద్దీ దృష్టా బస్సులను పెంచాలి

ఉచిత ప్రయాణం స్వాగతిస్తున్నాం. కాని ఆర్టీసీలో ప్రయాణం చేసేవారి సంఖ్య పెరిగింది.పెరిగిన ప్రయాణికులకు తగిన బస్సుల సంఖ్య పెంచాలి.బస్సులో కిక్కిరిసిన ప్రయాణంతో చంటిపిల్లలు, వృద్దులు ఇబ్బందులు పడుతున్నారు. అందుకే ప్రతి డిపోకు అధనంగా బస్సులను వేయాలి.

కందికొండ గీత, ఐద్వా జిల్లా కార్యదర్శి, నాగర్‌కర్నూల్

అలంపూర్ నుంచి అచ్చంపేట వరకు వ్యవసాయ పనుల కోసం వచ్చే కూలీలకు మారుమూల గ్రామాల నుంచి జిల్లా కేంద్రాలకు వచ్చే నిర్మాణరంగ కార్మికులకు ఆర్టీసీ ఉచిత ప్రయాణం వరం.ఆర్టీసీ ఉచిత సేవల వల్ల ఈ భారం రైతులకు తప్పింది. కూలీ డబ్బులతో పాటు ఆటోచార్జీలు సైతం రైతులే చెల్లించేవారు.ఇప్పుడా బాధ తప్పింది.వ్యవసాయ కూలీలు, నిర్మాణ రంగ కార్మికులు, చిరు వస్తువులను అమ్ముకునే వారికి సైతం ఉచిత రవాణ మేలు చేకూర్చింది.



కూలీ డబ్బులు మిగులుతున్నాయి.

నేను అలంపూర్ నుండి నాగర్‌కర్నూల్ కూలీ పనుల కోసం వచ్చాను గతంలో రావాణ కోసం వందల రూపాయలు ఖర్చు అయ్యేది. ఇప్పుడా బాద లేదు.చేసిన కూలీ డబ్బులు మొత్తం మిగిలి కుటుంభ ఖర్చులకు సరిపోతున్నాయి.

లక్ష్మి వ్యవసాయ కూలీ ,అలంపూర్

అంత్యక్రియలకు ఆర్థిక సాయం



నవతెలంగాణ- రాజాపూర్

రాజాపూర్ మండలంలోని మల్లేపల్లి గ్రామంలో రాసమళ్ళ లింగయ్య మరణించారు. మృతికి బీఆర్ఎస్ యువనేత చింపోడ్ అభిమన్యు రెడ్డి సంతాపం తెలిపారు. అనంతరం లింగయ్య అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5000/-రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించారు. కార్యక్రమంలో నారాయణ రెడ్డి, మోటే శ్రీశైలం, దండు రంగయ్య,పోలేమోని శ్రీను, అల్వాల శ్రీశైలం,రామస్వామి,యాదయ్య, అల్వాలా వీరస్వామి,బాలస్వామి, నరేష్, మరియు నాయకులు, యువసేన సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

రాజాపూర్ :రాజాపూర్ మండలంలోని చోక్కంపెట్ గ్రామ పంచాయతీలో చాకలి పెంటమ్మ(75) అనే వృద్దురాలు అనారోగ్యంతో మరణించారు. మృతికి బీఆర్ఎస్ పార్టీ యువనేత చింపోడ్ అభిమన్యు రెడ్డి సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులకు 5000/-రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మంచాల కృష్ణయ్య, కుత్నేపల్లి సర్పంచ్ సేవ్యనాయక్, ఉప సర్పంచ్ బోయ నీలమ్మ, గ్రామ కో ఆప్షన్ అజీమోద్దీన్, గ్రామ అధ్యక్షులు యాదగిరి, ఉప అధ్యక్షుడు అజీమ్, పార్టీ యూత్ వింగ్ అధ్యక్షులు బోయ రాజు, శాంతయ్య, రామకృష్ణ, రామ చెంద్రయ్య, సురేష్, రమేష్, నరేష్, చెన్నయ్య, నార్య, ఇబ్రహీం, నాయకులు, యువసేన సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

డబ్బాలను.. తొలగింపు



నవతెలంగాణ- బాలానగర్

బాలానగర్ మండల కేంద్రంలో బస్టాండ్ కూడలి వద్ద జాతీయ రహదారిపై సర్వీస్ రోడ్ లో ఉన్న చిల్లర వ్యాపార డబ్బాలను శుక్రవారం గ్రామ సర్పంచ్ భర్త తిరుపతి .పోలీసులు శుక్రవారం ఉదయం ప్రయాణగులు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు పలు సూచనలు సలహాలు ఇస్తూ తొలగించారు.గత శుక్రవారం సాయంత్రం ఐదు గంటల కు రోడ్డు ప్రమాదంలో ఐదుగురు మృతి చెందినది విధితమే బస్టాండ్ కూడాలి వద్ద ఉన్న కొన్ని వ్యాపార సంస్థ చిల్లర డబ్బాలను బ్యానర్లను తొలగించాలని సర్పంచ్ సూచించారు. ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా నడుపుకోవాల్సిందిగా తెలిపారు. ఎవరికీ ఎలాంటి ఇబ్బంది కలిగిన ట్రాఫిక్ ఇబ్బంది అయితే ఇక్కడి నుండి డబ్బాలను తొలగిస్తామని తెలిపారు ఎవరికీ ఇబ్బంది కలగకుండా వ్యాపారం నడిపించుకోవాల్సిందిగా కోరారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయండి

- ఎమ్మెల్యేకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువకులు విన్నపం



నవతెలంగాణ- రాజాపూర్

రాజాపూర్ మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎంతో అవసరమని... రాజాపూర్ మండల కేంద్రం తో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన విద్యార్థులు ఇంటర్ విద్య కోసమై జడ్చర్ల, షాద్ నగర్, మహబూబ్ నగర్ తదితర పట్టణాలకు తరలి వెళ్తున్నారని రాజాపూర్ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామానికి చెందిన పలువురు యువకులు శుక్రవారం జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. రాజాపూర్ మండలంలో కళాశాల ఎంతో అవసరమని తప్పనిసరిగా ఈ వినతిని తిరస్కరించకుండా త్వరలోనే మండల కేంద్రంలో కళాశాల ఏర్పాటుకు కృషి చేయాలని ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డికి విన్నవించినట్టు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు.ఈ విషయమై ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి సానుకూలంగా స్పందించారని ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాజాపూర్ మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు రాజాపూర్ మండలానికి చెందిన పలువురు యువకులు ఉన్నారు.

పెన్షనర్స్ డైరీలు, క్యాలెండర్స్ ఆవిష్కరణ

నవ తెలంగాణ మహబూబ్ నగర్

తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ రూపొందించిన 2024 డైరీ జిల్లా ట్రెజరీ అధికారి శ్రీనివాస్ శుక్రవారం ఆవిష్కరించారు. ఏటీవో ఈశ్వరప్ప, తానాజీ తోబాటు సంఘ నాయకులు జిల్లా అధ్యక్షులు కె.రామదాసు,ప్రధాన కార్యదర్శి బి.నర్సింలు,ఎస్.కిష్టయ్య, పి.మృత్యుంజయ రాజు, ఎ. లక్ష్మయ్య హాజరై మాట్లాడుతూ పెన్షనర్ల సమస్యలు మా పరిదిలో ఏ వున్నా తప్పనిసరిగా పరిష్కరిస్తామని ఫోన్ ద్వారా తెలిపినా స్వీకరిస్తామని పెన్షనర్స్ పై మాకు గౌరవం ఉందని మిమ్ములను ఇంత దూరం రానివ్వమని తెలిపారు. సర్వీస్ పెన్షనర్ చనిపోయిన తరువాత ఫ్యామిలీ పెన్షనర్ పుట్టిన తేదీ లేకపోవడం లేకపోవడం వలన 70 సంవత్సరాలకు రావలసిన అడిషన్ క్వాంటమ్ పెన్షన్ పొందలేక పోతున్నారని డీటీఓ దృష్టికి తీసుకురాగా, వారి పుట్టిన తేదీకి సంబంధించిన ఏదైనా ధ్రువపత్రం తీసుకు వస్తే నమోదు చేస్తామని అన్నారు.



ప్రజల సమస్యలు తీర్చడమే తమ లక్ష్యం : ఎమ్మెల్యే



నవతెలంగాణ- బాలానగర్

ప్రజల సమస్యలు తీర్చడమే తమ లక్ష్యమని జడ్చర్లఎమ్మెల్యే జనంపల్లి అనురుధ్ రెడ్డి అన్నారు. రాజాపూర్ మండల కేంద్రంలో సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. మండల అధ్యక్షురాలు సుశీల అధ్యక్షతన శుక్రవారం సమావేశ మందిరంలో జరిగింది.ముఖ్యఅతిథిగా హాజరైన జడ్చర్లఎమ్మెల్యే జనంపల్లి అనురుధ్ రెడ్డివివిధ శాఖల పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు..ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి గారు హాజరయ్యారు.సందర్భంగా మండలంలోని వివిధ శాఖలకు సంబంధించిన అధికా రులతో మాట్లాడి ఆయా శాఖల పనితీరుపై వివరాలను అడిగి తెలుసు కున్నారు...ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మండలంలోని ప్రతి శాఖకు సంబంధించిన అధికారులు సక్రమంగా తమ విధులను సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు. తొందరలోనే మండలంలోని ఆయా ఫ్యాక్టరీలను సందర్శించి అధిక పొల్యూషన్ ఉన్న ఫ్యాక్టరీల పైన చర్యలు తీసుకుంటానన్నారు.అలాగే అన్ని శాఖల అధికారులందరూ సమిష్టిగా పనిచేసి మండల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.మండలంలో విద్యుత్ త్రాగునీటి సమస్య తీవ్రంగా ఉందని రాయపల్లి సర్పంచ్ గంగాధర్ గౌడ్ సభ దృష్టికి తేగా ఎమ్మెల్యే స్పందిస్తూ తక్షణమే ఈ సమావేశంలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు వచ్చే సర్వసభ్య సమావేశానికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.వెంచర్లలో గ్రామపంచాయతీ కి కేటాయించిన స్థలాన్ని గ్రామపంచాయతీకి చెప్పాలని సూచించారు మండలంలో ఉన్న చెరువులో కుంటలు సర్వే చేసి పూర్తి నివేదిక ఇవ్వాల్సిందిగా ఆయన అన్నారు కొందరు లాగేసిన ప్రభుత్వ భూములను వెంటనే సర్వే చేసి బౌండరీ ఏర్పాటు చేయాల్సిందిగా ఆదేశించార. రెండు ఎకరాల భూమి ఉన్నవారికి రైతుబంధు పైసలు 5000 మందికి ఖాతాలో జమ అయినట్లు వ్యవసాయ శాఖ అధికారి సూచించారు.మిషన్ భగీరథ ద్వారా రంగారెడ్డి గూడా గ్రామపంచాయతీ హరిజనవాడకు త్రాగునీటి సమస్య తీవ్రంగా ఉందని గ్రామ సర్పంచ్ శశికళ రెడ్డి మిషన్ భగీరథ అధికారులపై ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని ఆమె అన్నారు.ప్రభుత్వం ఎమ్మెల్యే కోటా కింద 10 కోట్ల రూపాయలు కేటాయించిందని అవసరం ఉన్న చోట పనులు చేయిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.సమావేశంలో మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షులు మహిపాల్ రెడ్డి ఎంపీడీవో లక్ష్మీదేవి ఎమ్మార్వో వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

మోజేస్‌ను ఇండియా జెర్సీ లో చూడాలి : ఎమ్మెల్యే

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

మోజేస్ ను ఇండియా జెర్సీ లో చూడాలని ఉందని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రానికి చెందిన యం. షయినీ రాజ్ యం.అంజన్ రాజ్ దంపతుల కుమారుడు అయిన మోజేస్ అండర్ 17 జాతీయ స్థాయి క్రికెట్ పోటీలకు తెలంగాణ రాష్ట్ర జట్టు కు ఎంపికై, ప్రాతినిధ్యం వహిస్తున్న సందర్భంగా ఆయన మోజేస్ ను ప్రత్యేకంగా శుక్రవారం అభినందించారు. ఎంతో శ్రమచేస్తే కానీ ఈ స్థాయికి రాలేరని, మోజేస్ నిబద్ధతతో క్రికెట్ లో రాణించి తెలంగాణ రాష్ట్రం తరుపున ప్రాతినిధ్యం వహించే స్థాయికి ఎదగడం మహబూబ్ నగర్ జిల్లా కు కలిగిన గొప్ప గౌరవం అని ఆయన చెప్పారు. క్రికెట్ ఆడాలనే వారికి మోజేస్ రోల్ మోడల్ గా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. తాను కూడా యూనివర్సిటీ లేవల్ లో క్రికెట్ ఆడినట్లు తెలిపారు. పేదరికంలో ఉన్న తాను పేదరికాన్ని జయించి ఉన్నతస్థాయికి ఎదగాలనే సంకల్పమే మోజేస్ ను నేడు రాష్ట్ర స్థాయి కి ఎదిగేందుకు అవకాశం కలిగింది అని ఆయన అన్నారు. మోజేస్ ను చూస్తే మహబూబ్ నగర్ జిల్లా క్రికెట్ క్రీడాకారులకు మంచిరోజులు వస్తా యనే పూర్తి స్థాయిలో విశ్వాసం కలుగుతుంది అని ఎమ్మెల్యే గారు అన్నారు. క్రికెటర్ మోజేస్ కు పూర్తి స్థాయిలో నానుంచి సహకారం ఉంటుంది అని అన్నారు. మోజేస్ ఎదగడానికి కృషి చేసిన తల్లిదండ్రులను క్రికెట్ కోచ్ లను, మోజేస్ చదువుతున్న ఫాతిమా విద్యాలయం సిబ్బంది ని, మరియు మహబూబ్ నగర్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ సభ్యులకు ఎమ్మెల్యే అభినందనలు తెలియజేశారు.



దళిత బంధు అమలు చేయాలని ధర్నా

నవతెలంగాణ- హన్వాడ

దళిత బంధు అమలు చేయాలని దళిత సంఘాల ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయం ముందు శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దక్షిణ తెలంగాణ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మల్లె పోగు శ్రీనివాసులు ఎమ్మార్పీఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పెద్దెల్లి జంబలయ్య ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. గత టీఆర్ఎస్ ప్రభుత్వం దళితుల అభ్యున్నతి కోసం దళిత బంధు పథకాన్ని ప్రారంభించిందన్నారు. పైలట్ ప్రాజెక్టు కింద మొదటి విడతగా లబ్ధిదారులను ఎంపిక చేసి లబ్ధిదారులకు యూనిట్‌ని అందించిందన్నారు. అదేవిధంగా రెండో విడత నియోజకవర్గానికి 1100 మంది లబ్ధిదారులను ఎంపిక చేసి వారి దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేశారన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున వాటిని ఆపారని అన్నారు. ఎంపికైన లబ్ధిదారుల యూనిట్ల కోసం జిల్లా కలెక్టర్ వారి అకౌంట్లో నిధులు జమ చేశారని అన్నారు ఇప్పుడు ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం దళిత బంధు పథకం రద్దు చేస్తామని చెప్పడం సమంజసం కాదని అన్నారు దళిత బంధు పథకాన్ని యధావిధాంగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. సమాజంలో దళితుల సంక్షేమం కోసం ఏ ప్రభుత్వం చేపట్టని విధంగా తెలంగాణ ప్రభుత్వం దళిత బంధు పథకాన్ని తీసుకొచ్చిందన్నారు. దీని ద్వారా అట్టడుగునా ఉన్న దళితులు ఉన్నత స్థానానికి ఆర్థికంగా ఎదిగేందుకు తోడ్పడుతుందని అన్నారు దళిత బంధు పథకాన్ని ఆపితే రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు రాస్తారోకోలు నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఈఓఆర్డి వెంకట్ రెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాల కృష్ణయ్య, డబ్బా రాములు, ఆనందు, యాదయ్య, శ్రీనివాసులు, హనుమంతు, కుర్మయ్య, దస్తయ్య, తిరుమలేశు, తిరుపతయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా జాతీయ యువజన ఉత్సవాలు

- 16న జైపాల్ రెడ్డి స్ఫూర్తి స్థలానికి శంకుస్థాపన
- జెపీఎన్‌సీఈ చైర్మన్ రవికుమార్

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

కేంద్ర మాజీ మంత్రి స్వర్గీయ జైపాల్ రెడ్డి స్ఫూర్తి స్థలానికి 16వ తేదీన తెలంగాణ ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క శంకుస్థాపన చేస్తున్నట్లు జయప్రకాష్ నారాయణ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ రవికుమార్ తెలిపారు. శుక్రవారం కళాశాల ఆవరణంలో యువజన ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఫైర్ డిపార్ట్మెంట్ వారు అగ్ని ప్రమాదాలు జరిగి నప్పుడు మంటల్లో చిక్కుకున్న వారిని ఎలా రక్షించాలని చూపించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ. శుక్రవారం జాతీయ యువజన ఉత్సవాల సందర్భంగా కళాశాలలో విద్యార్థులకు వివిధ రకాల పోటీలు సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించినట్లు వారు తెలిపారు. జనతాదళ్ పార్టీ వ్యవస్థాపకులు కాంగ్రెస్ పార్టీలో చేరి ఎమ్మెల్యేగా ఎంపీగా నాలుగు సార్లు కేంద్రమంత్రిగా పనిచేసిన స్వర్గీయ జయపాల్ రెడ్డి నాకు రాజకుయ గురువు అని తెలిపారు. ఈనెల 16వ తేదీన జైపాల్ రెడ్డి 82వ జయంతి సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం హైదరాబాదులోని పీవీ నరసింహారావు ఘాట్ దగ్గర కేటాయించిన స్థలంలో జైపాల్ రెడ్డి స్ఫూర్తి స్థలానికి శంకుస్థాపన జరుగుతుందని తెలిపారు. ఈ రాష్ట్రంలోని వికలాంగులందరూ మనోధైర్యాన్ని కోల్పోకుండా ఒక వికలాంగుడిగా జయపాల్ రెడ్డి సాధించిన అనేక విజయాలను తెలుసుకొని స్ఫూర్తి పొందాలని తెలిపారు. తెలంగాణ సాధించడంలో కీలక భూమిక పోషించిన జయపాల్ రెడ్డి తెలంగాణ ప్రజలకు ఎంతో భవిష్యత్తును ఇచ్చి వెళ్లారని తెలిపారు . అదే రోజు ఇక్కడ జైపాల్ రెడ్డి జయంతి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు స్థానికంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ కమ్యూనిస్టు పార్టీ నాయకులను ఆహ్వానించినట్లు వారు తెలిపారు. ఆరోజు ఆయన పేరుతో రూపొందించిన మూడు పాటల సీడీ ఆవిష్కరణ ఉంటుందన్నారు. వివిధ రాజకీయ పార్టీల నాయకులు అభిమానులు పెద్ద ఎత్తున కలసి రావాలని విజ్ఞప్తి చేశారు.



నాగరాజుకు ఘన సన్మానం

నవతెలంగాణ -పెద్దకొత్తపల్లి

కేంద్రానికి చెందిన ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ లో జూనియర్ లైన్మెన్ గా అచ్చంపేట సెక్షన్లో పనిచేస్తున్నాడు. ఈనెల 9 ,10 తేదీలలో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో జరిగిన తెలంగాణ స్టేట్ ట్రాన్స్కో మరియు డిస్కం వాలీబాల్ పోటీలో రాష్ట్రస్థాయిలో బహుమతి సాధించినందుకు గాను శుక్రవారం పెద్దకొత్తపల్లి గ్రామంలో స్థానిక సర్పంచ్ ఆదేర్ల వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ దండు నరసింహాలు నాగరాజును శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత చదువుతోపాటు, ఉద్యోగం తో పాటు క్రీడల్లో ఆసక్తిని పెంచుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని, క్రీడలలో రాణించి తల్లిదండ్రులకు గ్రామానికి పేరు ప్రతిష్టలు తేవాలని యువతకు వారు సూచించారు.

పేకాట స్థావరంపై పోలీసుల మెరుపుదాడి

- రెండు లక్షల 43 వేల. డబ్బు 5 బైకులు ఒక కారు వాహనాలు సెల్ ఫోన్ లను స్వాధీనం

నవతెలంగాణ- కందనూలు

నాగర్ కర్నూల్ మండలం వనపట్ల గేట్ సమిపాన గురువారం మధ్య రాత్రి పేకాట స్థావరంపై ఎస్సై మహెందర్ ఆద్వర్యంలో పోలీసుల మెరుపు దాడులు నిర్వహించారు. 8 మంది పేకాటరాయుళ్ళ రెండు లక్షల 43 వేల. డబ్బు 5 బైకులు ఒక కారు వాహనాలు సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకున్నారు. మీడియా సమావేశంలో తెలిపారు వీరంతా నాగర్ కర్నూల్ జిల్లా పరిసర ప్రాంతాల వ్యక్తులుగా గుర్తించారు. మీరు పలు పేకాట కేసులో ఉన్నారు కొంతమంది పరారీలో ఉన్నరు. కేసు నమోదు చేసి రిమాండుకు తరలించినట్లు ఎస్సై మహేందర్ తెలిపారు

నవతెలంగాణ 2
వనపర్తి
శనివారం జనవరి 13, 2024 www.navatelangana.com

విచారణలను వేగవంతం చేయాలి

- జిల్లా జడ్జీ ఎం.ఆర్. సునీత



వనపర్తి : కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న ట్రయల్స్ కేసెస్, అండర్ ట్రయల్ ప్రిసినర్స్, నాన్ వెలబుల్ వారం, సమన్స్ వేగవంతం చేయాలని జిల్లా జడ్జీ ఎం.ఆర్ సునీత అన్నారు. పెండింగ్ కేసులపై చర్చించేందుకు జ్యుడీషియల్ అధికారులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, వనపర్తి పోలీసు అధికారులతో కూడిన సమన్వయ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. డిస్టిక్ ప్రిన్సిపల్ సెషన్స్ జడ్జీ ఎం. ఆర్. సునీత అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జీ మాట్లాడుతూ విచారణ సమయంలో విచారణ అధికారులకు మార్గదర్శకాలు, కోర్టుల్లో ఎఫ్ఐఆర్ దాఖలు చేసే ప్రక్రియ, అధికారుల హాజరు, సాక్షుల హాజరు, ఛార్జ్‌షీట్‌లను సత్వరమే సమర్పించడంపై మార్గదర్శకాలను తప్పకుండా పాటించాలని సూచించారు. పోక్సో, జువైనల్ జస్టిస్ యాక్ట్ కేసులను నిర్వహించే దర్యాప్తు అధికారులను కోర్టు మార్గదర్శకాలకు కట్టుబడి ఉండేలా సెన్సిటైజ్ చేయడంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. వారెంట్ల సత్వర అమలు, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులను సత్వరమే ముగించేందుకు పోలీసు ఉన్నతాధికారులు త్వరితగతిన చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని కూడా సమావేశంలో ప్రస్తావించారు. విచారణ సమయంలో దర్యాప్తు అధికారులు అనుసరించాల్సిన మార్గద ర్శకాలు కోర్టులో ఎఫ్ఐఆర్ దాఖలు చేయడం విచారణ సమయంలో అధికా రులు, సాక్షులు హాజరు కావడం, చార్ సీటు ముందస్తుదాకలపై కూడా వారు చర్చించారు. ఈ సమావేశంలో వనపర్తి జిల్లా అడిషనల్ ఎస్పీ రామదాసు తేజావత్, సీనియర్ సివిల్ జడ్జీ వి. రజిని, జూనియర్ సివిల్ జడ్జీలు రవి, జానకి, ఆత్మకూరు జూనియర్ సివిల్ జడ్జీ శిరీష పోలీసు అధికారులు పాల్గొన్నారు.

పారదర్శక ఓటర్ జాబితాకు సహకరించాలి

- జిల్లా అదనపు(రెవేన్యూ) కలెక్టర్ తిరుపతి రావ్



వనపర్తి : పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా పారదర్శకమైన ఓటర్ జాబితాను రూపొందించడం జరుగుతుందని, రాజకీయ పార్టీల నేతలు సహకారం అందించాలని వనపర్తి జిల్లా అదనపు(రెవేన్యూ) కలెక్టర్ తిరుపతి రావు అన్నారు. శుక్రవారం ఆయన సమీకృత జిల్లా అధికారుల కార్యాలయంలోని సమావేశ మందిరంలో నామినేషన్ల ప్రక్రియ, వ్యయ నిర్వహణ, ఆక్సీలరీ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు తదితర అంశాల పై అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. 18 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కోసం ధరఖాస్తు చేరుకునేందుకు అవగాహన చేస్తున్నామని తెలిపారు. పూర్తి సమాచారం తో కూడిన ఓటరు జాబితా ను రూపొందించడం జరుగుతుందని తెలిపారు. నకిలీ ఓట్లను గుర్తించి ఓటరు జాబితాలో నుంచి తొలగించడం జరుగుతుందన్నారు. పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ కు ముందు ఓటర్ పోల్ చిట్టీలను పంపిణీ చేయటం జరుగుతుందని తెలిపారు. ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు, అన్ని జాగ్రత్తలు తీసుకొని నామినేషన్ పత్రాలను సమర్పించాలన్నారు. అలాగే ఆయా రాజకీయ పార్టీలు సైతం వారి అభ్యర్థుల నామినేషన్ల సమర్పణ సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఒకటికి రెండుసార్లు ముందే తనిఖీ చేసుకొని నామినేషన్ల ప్రక్రియను సజావుగా నిర్వహిం చేందుకు సహకరించాలని కోరారు. నామినేషన్ల దాఖలు సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై, ప్రొఫార్మాలు ఇతర పత్రాల సమర్పనపై జిల్లా అడిషనల్ కలెక్టర్ రాజకీయ పార్టీల ప్రతినిధులకు సవివరంగా తెలియజేశారు. అభ్యర్థులు అలాగే రాజకీయ పార్టీలు సమర్పించే డిక్లరేషన్లు, ఇతర వివరాలను పార్టీలు వారి అభ్యర్థులకు సంబంధించిన క్రిమినల్ అంటిసిడెంట్స్ ప్రచురణ ఫారాల వివరాలు, సమర్పించాల్సిన సమయాల పై వివరంగా తెలియజేశారు. అంతేకాక మహబూబ్నగర్ జిల్లాలోని నాగర్ కర్నూల్ పార్లమెంట్ స్థానం పరిధిలో ఏర్పాటు చేయనున్న ఆక్సిలరీ పోలింగ్ కేంద్రాల వివరాలను తెలియజేశారు. పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్నీ పార్టీలు సహకరించాలని మరోసారి ఆయన విజ్ఞప్తి చేశారు. వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు హాజరయ్యారు.

కేవీపీఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ



వీపనగండ్ల : మండల కేంద్రంలోని మహనీయుల విగ్రహాల కేవీపీఎస్ మల్టీకలర్ 2024 క్యాలెండర్ ను కేవీపీఎస్, కాంగ్రెస్, , సీపీఐ(ఎం), బీ ఆర్ఎస్, అంబేద్కర్ యూత్ నాయకులు ఆధ్వర్యంలో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మురళి మాట్లాడుతూ ఆత్మగౌరవం సమానత్వం కుల నిర్మూల లక్ష్యాలతో ఏర్పడిన కేవీపీఎస్ కుల వివక్షత అసమానతులపై పోరాటాలు చేసి ఎన్నో విజయాలు సాధించిందని అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసి దాని స్థానంలో మను సంస్కృతి అమలు చేసే ప్రయత్నం చేస్తుందని అన్నారు. రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ రక్షించుకొంటూ రాజ్యాంగ ఫలాల ద్వారా అభివృద్ధి అభివృద్ధి సాధించాలని అన్నారు. దళిత బడుగు బల హీన వర్గాల అభ్యున్నతికి కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు మాజీ మండల అధ్యక్షులు ఎత్తం కృష్ణయ్య యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు డాక్టర్ గోదల బీరయ్య యాదవ్, నాయకులు వైయస్ వెంకటయ్య, రేషన్ డీలర్ల సంఘం మండల అధ్యక్షులు బస్వరాజ్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ యూత్ మండల అధ్యక్షులు పాము రాజశేఖర్ , కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు నక్క విష్ణు, కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు పాము రాజశేఖర్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నక్క విష్ణు నాయకులు గోపి, మద్దిలేటి, బి ఆర్ ఎస్ నాయకులు చిన్న రాము, మద్దిలేటి, అంబేద్కర్ యూత్ సభ్యులు సహదేవ్, ఓంకార్, యుపిఎస్ నాయకులు వెంకటేష్, రఘు , సీపీఐ(ఎం) నాయకులు ఈశ్వర్ ,రామన్ గౌడ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు

వ్యాధి నిరోధక టీకాలు వేసుకోవాలి

- డాక్టర్ రతన్ కుమార్



మదనాపురం : విద్యార్థులు వ్యాధి నిరోధక టీకాలు వేసుకుంటే సంపూర్ణ ఆరోగ్యం అని డాక్టర్ రతన్‌కుమార్ అన్నారు. మదనాపురం మండలంలోని దుప్పల్లి గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థులకు ఏఎన్ఎం శ్రీదేవితో కలిసి వ్యాధి నిరోధక టీకాలు వేసి అవగాహన కల్పించారు. టీకాలు తీసుకోవడం వల్ల కంటవాతం, దనుర్వాతం నుంచి కాపాడుకోవచ్చని తెలిపారు. పాఠశాల స్థాయి నుంచే వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని విద్యార్థులకు సూచి ంచారు. కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు జిలేఖ భేగం,సలిమా బేగం, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

మాతా , శిశు సంరక్షణ ఆసుపత్రిని సందర్శించిన కలెక్టర్లు



వనపర్తి : వనపర్తి జిల్లా ఎంసీ హెచ్ మాతా, శిశు సంరక్షణ ఆసుపత్రిని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, లోకల్ బాడీ కలెక్టర్ సంచిత్ గాంగ్వ ర్ లు శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో మెరుగైన సేవలు అందిస్తున్న వైద్యులను కలెక్టర్ అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవల గురించి స్వయంగా బాలింతలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రోగులకు అందిస్తున్న భోజనం పై ఆరాతీశారు. అదేవిధంగా ఆస్పత్రి ఆవరణలో క్రిటికల్ కేర్ వద్ద జరుగుతున్న పనులను పరిశీలించి నాణ్యతవంతంగా పనులు జరపాలని నాణ్యత వంతమైన సిమెంట్, సీకులు ఉపయోగించాలని కలెక్టర్ కాంట్రాక్టర్ సూచించారు. టీ హబ్లో జరుగుతున్న టెస్టుల గురించి అక్కడి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నరేంద్ర కుమార్, సి ఎస్ ఆర్ ఎమ్ ఓ డాక్టర్ రవిశంకర్, ఆర్ ఎం ఓ డాక్టర్ బంగారయ్య, హెచ్ ఓ డి కిరణ్మయి, అరుణ కుమారి, పిడిఆర్టిహెచ్‌ఓడి చంద్రమోహన్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

బీజేపీని ఓడించడమే తక్షణ కర్తవ్యం

- కేంద్ర ప్రభుత్వ కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలపై దేశవ్యాప్త ఆందోళనలు
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు జాన్‌వెస్లీ

నవతెలంగాణ - వనపర్తి

బీజేపీని ఓడించడమే కమ్యూనిస్టు పార్టీల తక్షణ కర్తవ్యం అని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ అన్నారు. శుక్రవారం సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా కమిటీ సమావేశం సీపీఐ(ఎం) జిల్లా కార్యాలయంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పుట్ట ఆంజనేయులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ మాట్లాడుతూ జనవరి 10 నుంచి 20వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా కరపత్రాల ద్వారా విస్తృతంగా ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించాలన్నారు. జనవరి 19వ తేదీన అన్ని జిల్లా కేంద్రాల్లో కార్మిక- కర్షక ఐక్యతా సదస్సులు నిర్వహించాలని, జనవరి 26వ తేదీన అన్ని జిల్లా కేంద్రాల్లో ట్రాక్టర్, వాహనాల ర్యాలీలు నిర్వహించాలని నిర్ణయించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి సీపీఐ (ఎం) సంపూర్ణ మద్దతు ఇస్తుందన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం అనేక త్యాగాలతో పోరాడి సాధించుకున్న 29 చట్టాలను కుదించి నాలుగు లేబర్ కోడలుగా తీసుకువచ్చిందని అన్నారు. వీటివల్ల కార్మికులకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందని, యాజమాన్యాలకు ఉపయోగ పడుతుందని అన్నారు. రైతాంగానికి రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టేందుకు కోరుకుంటున్నారని అన్నారు. బడ్జెట్లో వ్యవసాయ రంగానికి, ఉపాధి హామీ పథకానికి నిధులలో కోత పెట్టిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల ఫలితంగా రోజురోజుకు నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్నాయని, వాటిని నియంత్రించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని అన్నారు. నిరుద్యోగ సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం ఖాళీ పోస్టులను కూడా భర్తీ చేయలేదని పైగా కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల ఉన్న ఉపాధి అవకాశాలు కూడా కోల్పోయారని అన్నారు. అందుకని కేంద్ర నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని గద్దెదించాలని, కార్పొరేట్లని తరిమికొట్టాలని, దేశాన్ని రక్షించాలనే నినాదంతో జరుగు ఈ ఆందోళనలో అన్ని కార్మిక, రైతు, వ్యవసాయ కూలీ, మహిళా, విద్యార్థి లోకమంతా కూడా భాగస్వాములు కావాలని కోరారు. సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బాల్ రెడ్డి, జి ఎస్ గోపి, జిల్లా నాయకులు ఎం రాజు, ఎం కృష్ణయ్య, వేణుగోపాల్, బాల్య నాయక్, మహబూబ్ బాషా,రమేష్, వెంకటేష్‌లి తదితరులు పాల్గొన్నారు.



పాత పథకాలకు పాతరేసి..

- కృష్ణాజలాలపై చౌరస్తాలో చర్చకు సిద్ధమేనా..?
- కళ్యాణ్ లక్ష్మి చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

ప్రభుత్వ పథకాలపై మాట్లాడం విడ్డూరం



పెబ్బేరు : మొన్నటిదాకా ప్రభుత్వ పాలనలో ఉన్న ప్రజాప్రతినిధులు పాత పథకాలకు పాతరేసి నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ప్రభుత్వ పథకాలపై మాట్లాడడం విడ్డూరంగా ఉందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి విమర్శించారు. శుక్రవారంపెబ్బేరు మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని 141 మంది లబ్దిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పొందాలంటే నెలలు నెలలు ఎదురుచూడాల్సి వచ్చేదని, తీరా చెక్కుల పంపిణీ చేసే సందర్భంలో రాత్రి ఫోన్ చేస్తే పొద్దున్నే వనపర్తి జిల్లా కేంద్రంలో క్యాంపు కార్యాలయం ముందు పడిగాపులు కాసే దుస్థితి ఉండేదని, నేడు అలాంటి దుస్థితికి చరమ గీతం పాడి ఏ మండల కేంద్రంలో ఎక్కడికక్కడ కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను అందజేస్తారని , సంక్రాంతి పండగ ముందు మీకు చెక్కులను అందజేయడం సంతోషంగా ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. నిన్న మాజీ మంత్రి నిర్వహించిన ఓ ప్రెస్ మీట్ లో కృష్ణా నదిలోని నీళ్లను రైతులకు వదలవచ్చు కదా అని. రైతుబంధు రైతు బీమాలనుఅందించాలని డిమాండ్ చేశారు.. సంతోషం కాని కనీస అవగాహనతో మాట్లాడి ఉంటే బాగుండేదని, ప్రస్తుతం కృష్ణా నదిలో నీళ్ల లేవన్న విషయం తెలిసి విషయం గుర్తించకుండా ప్రతి పక్షంలో ఉన్నాం కదా ఏదైనా మాట్లాడొచ్చు అను కుంటే పొరపాటని పేర్కొన్నారు. ఈ విషయంపై పెబ్బేరు చౌరస్తాలో రైతుల మధ్యన చర్చకు సిద్ధమని సవాలు విసిరారు. ఎన్నికల హామీ కింద నిరుద్యోగ భృతి, 57 సంవత్సరాలకి పెన్షన్ అందజేత రుణమాఫీ పథకాలను అమలు చేయ కుండా ప్రజలను ఇబ్బందులకు గురిచేసిన నాయ కులు ముందు ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలలో రెండు గ్యారెంటీలను ఇప్పటికే అమలు చేశామని, మరో మహిళలకు సంబంధించిన గ్యారెంటీ పథకాన్ని అమలు చేయబోతున్నామని హామీలు ఇచ్చి కాలయాపన చేసే పార్టీ కాంగ్రెస్ పార్టీ కాదని అన్నారు. అనంతరం లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శైలజ, జెడ్పిటిసి పద్మా వెంకటేష్, మున్సిపల్ చైర్మన్ కరుణా శ్రీ, తహసీల్దార్ లక్ష్మి ,ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, సర్పంచులు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అందరికీ ఆదర్శం 'స్వామి వివేకానంద '

- కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



వనపర్తి : స్వామి వివేకానంద భారతీయులందరికి ఆదర్శంగా నిలిచాడని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని జిల్లా హిందూ వాహిని ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వామి వివేకానంద విగ్రహానికి కలెక్టర్ తేజస్ నందలాల్, అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ (లోకల్ బాడీస్) తో కలసి ఈ ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రం లోని స్వామి వివేకానంద చౌరస్తా ఆవరణలోని స్వామి వివేకానంద విగ్రహానికి వారు పూలమాలలేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జీవితంలో సాహసోపేతంగా ఉండాలని తెలిపారు. నా సొంతం అనే భావన కాకుండా మనం అనే భావన కలిగి ఉండాలని తెలిపారు. ప్రజల కోసం మంచి చేయాలనే లక్ష్యం చేసుకొని మార్గదర్శకులుగా ముందుకు సాగాలని చెప్పారు. నేటి యువతే భావి భారత సంపదగా ఉండాలనే నేడు నేషనల్ యూత్ డేగా వేడుకలు జరుపుకోవడం అభినంద నీమని అందరికి శుభాకాంక్షలు తెలిపారు. భారతీయులకు దిశ, దశ నిర్దేశం చేసిన స్వామి వివేకానంద చిరస్మరణీయునిగా గుర్తు పెట్టుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. భారతదేశ అభివృద్ధికి యువతీ, యువకులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్తు చైర్మన్ ఆర్ లోక్ నాథ్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ కార్యక్రమంలో హిందూ వాహిని ఆర్గనైజేషన్ వనపర్తి, నాగర్ కర్నూల్, మహబూబ్ నగర్, గద్వాల జిల్లాల విభాగ్ కన్వీనర్ అభిలాష్, వనపర్తి జిల్లా కన్వీనర్ అరుణ్ గౌడ్, మహిళ విభాగం కన్వీనర్ మమత కార్యకర్తలునంద, హర్ష వినయ్ పాల్గొన్నారు.

పెబ్బేరు : యువకుల స్ఫూర్తి ప్రదాత స్వామి వివేకానంద 161 వ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం పెబ్బేరు మున్సిపల్ కేంద్రానికి విచ్చేసిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పెబ్బేరు లోని వివేకానంద విగ్రహానికి పూలమాలలు చేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు. చికాగో సమావేశాల్లో భారత దేశ కీర్తి ప్రతిష్టలు ప్రపంచానికి చాటాడని, ఆ మహనీయుని జయంతిని నేషనల్ యువజన దినోత్సవంగా ఘనంగా జరుపుకుంటామని, అందుకు అందరం గర్వించాలని అన్నారు. ఈ కార్యక్రమం వనపర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్, మండల అధ్యక్షుడు విజయ్ వర్ధన్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్, టౌన్ అధ్యక్షుడు వెంకట్ రాములు, జిల్లా యువజన నాయకులు రంజిత్ కుమార్, మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, కౌన్సిలర్ అశ్విని సత్యానారాయణ, నాయకులు రాములు యాదవ్,శ్రీరంగాపూర్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి,యాపార్ల రాం రెడ్డి, భాను ప్రకాష్ రెడ్డి, భరత్ రావు, హేమంత్ రెడ్డి, మణిగిల్లా తిరుపతయ్య, శివ పాల్గొన్నారు.

వీపనగండ్ల : మండలంలోని కల్వరాల గ్రామంలో స్వామి వివేకానంద యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వివేకానంద 161 వ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు . ఈ సందర్భంగా స్వామి వివేకానంద విగ్రహానికి స్వామి వివేకానంద యూత్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు పోచమోని శివశంకర్ యాదవ్ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎం దశరథ రెడ్డి ,వెంకట నరసింహ యాదవ్, బాబు, లక్ష్మయ్య, రాజు ,రమేష్, శీను, ఎల్లయ్య ,కురుమయ్య, రామకృష్ణ ఆనంద్ ,సంజయ్ పాల్గొన్నారు.

ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణంలో యువజన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. వివేకానంద సేవ సమితి ఆధ్వర్యంలో, అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ నుంచి నాయకులు వివేకానంద విగ్రహానికి పూలమాలవేసి ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రహమతుల్ల, మహేశ్వర్ రెడ్డి, శ్రీనివాసులు ముదిరాజ్, అశోక్ సింగ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



మదనాపురం : స్వామి వివేకానంద యువతకు స్ఫూర్తిదాయకమని సర్పంచ్ రామ్ నారాయణ అన్నారు. మదనాపురం మండల కేంద్రంలోని గ్రంథాలయ ఆవరణలో శుక్రవారం వివేకానందుని జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.యువత ఆయన అడుగు జాడల్లో నడవాలని సర్పంచ్ రాంనారాయణ సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాలస్వామి, సాయిలు యాదవ్, దేశీ లక్ష్మయ్య యాదవ్,శాంతయ్య ,సాంబ శివుడు,రాములు,గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.





ప్రభుత్వ భూములను కాపాడుకుందాం

- మున్సిపల్ సమావేశంలో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



పెబ్బేరు: నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ, దేవాదాయ, భూములను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని... వాటిని ప్రభుత్వ పరం చేసుకునే సమయంలో ఎవరికైనా నష్టం కలిగి ఉంటే నష్టపరిహారం చెల్లించాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. శుక్రవారం పెబ్బేరు మున్సిపాలిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా కౌన్సిలర్లు పట్టణంలోని అన్ని వార్డులలో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యేకు వివరించారు. గత ఐదేళ్ల కాలంలో మేము కౌన్సిలర్లుగా కొనసాగే మే తప్ప ఏ వార్డులోను అభివృద్ధి పనులు జరగలేదని విద్యుత్ సమస్యలు వార్డు వార్డున ఉన్నాయని మురికి కాలువ నిర్మాణం రోడ్డు వెడల్పు లాంటి అనేక సమస్యలు అలాగే పెండింగ్లోనే ఉన్నాయని ఎమ్మెల్యేకు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపల్ కమిషనర్ ప్రతి సమస్యపై దృష్టి సారించి అందుకు సంబంధించి పరిష్కారానికి కావాల్సిన చర్యలను చేపట్టాలని సూచించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రోడ్డు వెడల్పులో ఆవాసాలను చిరు వ్యాపారాలను కోల్పోయిన బాధితులందరితో ప్రత్యేక సమావేశం నిర్వహించి మున్సిపల్ సమావేశంలో ఒక నిర్ణయం తీసుకుందామని సూచించారు. సంత భూమి విషయంలో పూజారికి, ఆలయ భూములకు, మున్సిపల్‌కు మధ్యన దళారులు ప్రవేశించడం ద్వారానే మధ్యవర్తుల మోసపూరిత మాటల వల్లనే సమన్వయం లోపించి సమస్య తీవ్రమైందని త్వరలోనే అందుకు సంబంధించిన వారందరితో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేద్దామని ఆయన పేర్కొన్నారు. సంత భూమి విషయంలో మున్సిపల్ సమావేశంలో కౌన్సిలర్లు అందరూ ప్రత్యేక తీర్మానం చేయాలని ఎమ్మెల్యే సూచించారు.కార్యక్రమంలో స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ గాంగ్ వార్ మున్సిపల్ చైర్మన్ కరుణ మున్సిపల్ కమిషనర్ ఆదిశేషు వైస్ చైర్మన్ కర్రెస్వామి తాసిల్దార్ లక్ష్మి, మున్సిపల్ కౌన్సిలర్లు నాయకులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం : ఎస్ఐ



ఆత్మకూర్ : క్రీడలతో మానసికోల్లాసం అనిఅమర చింత ఎస్సై జగన్మోహన అన్నారు. శుక్రవారం అమరచింత మండలంలోని సింగంపేట గ్రామంలో సంక్రాంతి సంబురాలలో భాగంగా గ్రామంలో క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అమర చింత ఎస్సై హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు అజయ్ క్రీడా పోటీల తాతలు మాజీ సర్పంచ్ సరోజ రాఘవేందర్ చిన్న అంజనేయులు నారాయణ, గ్రామ పంచాయతీ కార్యదర్శి భాస్కర్, రవి ,రఫిక్, రమేష్, గోపాల్, శ్రీనివాసులు, విలేకరి రాజరత్నం, క్రీడాకారులు, క్రీడాభిమానులు తదితరులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ



వీపనగండ్ల : మండలంలోని గోవర్ధనగిరిలో శుక్రవారం సాయంత్రం స్థానిక పోలీసులు వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ చంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం వాహనాల పెండింగ్ చలాన్ డబ్బులు చెల్లించేందుకు రాయితీ సౌకర్యం కల్పించడం జరిగిందని , ఈ సౌకర్యాన్ని వాహనదారులు సద్వినియోగించుకోవాలని సూచించారు. గడువులోగా చెల్లించాలని, ఇలా చెల్లించకుంటే పూర్తిస్థాయిలో ఉన్న పెండింగ్ డబ్బులు వాహనదారులు చెల్లించాల్సి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుళు అశోక్, సురేష్ ,హెూంగార్డు ధర్మ తదితరులు పాల్గొన్నారు.

జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే..

ధరూరు : మండలంలోని ర్యాలంపాడు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు నర్సింహులు గౌడ్ మనవడు మొదటి జన్మదిన వేడుకలను గద్వాల జిల్లా కేంద్రంలోని సీఎన్జి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పాల్గొని చిన్నారికి అక్షంతలు వేసి ఆశీర్వ దించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీలు ప్రభాకర్ రెడ్డి, రాజశేఖర్, వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, సర్పంచ్లు వెంకటేశ్వర్ రెడ్డి, వీరన్న గౌడ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పటేల్ ప్రభాకర్ రెడ్డి, సత్య రెడ్డి, వెంకటరామిరెడ్డి, అజయ్, నరసింహ రెడ్డి, ఆంజనేయులు, వెంకటన్న గౌడ్, గంగాధర్ గౌడ్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చెత్త బుట్టల పంపిణీ

నవతెలంగాణ- కొల్లాపూర్ రూరల్

నేడు కుడికిళ్ల గ్రామంలోని చెత్త బుట్టల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న కొల్లాపూర్ జడ్పీటీసీ జూపల్లి భాగ్యమ్మ జూపల్లి రఘుపతిరావు ప్రజలకు చెత్త బుట్టలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాన్ని అపరిశుభ్రం చేయకుండా, గ్రామాన్ని శుభ్రంగా ఉంచాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోని, సర్పంచ్ జ్యోతి రామ్ మాజీ ఎంపీటీసీ, శంకర్, ఉప సర్పంచ్ రామకృష్ణ, వార్డు సభ్యులు, రాసాల మూర్తి, బొడ నీలమ్మ, లక్ష్మి, వెంకటేష్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు , శ్రీరాములు, మల్లేష్, వెంకటేష్, సంఖ్య మౌలాలి, పాండు, హరికృష్ణ గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

పంజుగుల సర్పంచ్ పద్మ సస్పెన్షన్ ఎత్తివేత

కల్వకుర్తి : మండలంలోని పంజుగుల గ్రామ సర్పంచ్ పద్మ అంజి యాదవ్ సస్పెన్షన్ ఎత్తివేస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. నిధుల దుర్వినియోగం పై నెల రోజుల క్రితం ఆమెను జిల్లా పంచాయతీ అధికారి సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. తాజాగా ఆమె సస్పెన్షన్ ఎత్తివేస్తూ ఆదేశాలు ఇవ్వడంతో శుక్రవారం స్థానిక ఎంపీడీవో అంజనేయులు నియామక ఉత్తర్వులను సర్పంచ్ కు అందజేశారు. బాధ్యతగా పనిచేసే గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఎలాంటి వివాదాలకు



తావు లేకుండా నిధులను సక్రమంగా ఖర్చు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీ ఓ దేవేందర్ తదితరులున్నారు.

ఎమ్మెల్యే కసిరెడ్డికి ఘన సన్మానం..

నవ తెలంగాణ వెల్దండ



కల్వకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని మండల పరిధిలోని మర్రిగుంత తండా వాసులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పుష్పగుచ్చం అందజేసి శాల్వా కప్పి ఘనంగా సత్కరించారు. తండా అభివృద్ధికి ప్రత్యేక చొరవ చూపాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో తండావాసులు దేశ్య నాయక్, రమేష్ నాయక్ తదితరులున్నారు.

కల్వకుర్తిలో సంక్రాంతి సంబరాలు ప్రారంభం

నవతెలంగాణ- కల్వకుర్తి

పట్టణంలోని సావిత్రిబాయి పూలే ఒకేషనల్ కళాశాలలో సంక్రాంతి సంబరాలు శుక్రవారం ఎంతో ఘనంగా ప్రారంభమయ్యాయి. జాతీయ దినోత్సవంతోపాటు ఈ సంబరాలను కళాశాల నిర్వాహకులు రాజేందర్ ఆధ్వర్యంలో వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సంక్రాంతి సాంప్రదాయాలను కళాశాలలో ఏర్పాటుచేసి అందరిని ఆకట్టుకున్నారు. గంగిరెద్దులు ఆటలతో అందరినీ అలరించాయి. కళాశాల ఆవరణలో భోగిమంటలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థినిలు రకరకాల ముగ్గులు వేసి అందరినీ ఆకట్టుకున్నారు. అనంతరం నిర్వాహకులు రాజేంద్ర మాట్లాడుతూ కళాశాలలో ప్రతి ఏడాది సంక్రాంతి సంబరాలను ఎంతో ఘనంగా జరుపుకుంటామని అన్నారు. ముగ్గుల పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ సురేందర్ రెడ్డి, డైరెక్టర్ సహస్ర, అధ్యాపకులు నవీన్, బాలరాజు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో యువత పట్టు సాధించాలి : ఎమ్మెల్యే

నవతెలంగాణ - ఉప్పునుంతల



ఉప్పునుంతల మండలంలోని దేవదారి కుంట తండాలో ఈ నెల 2 వ తేది నుంచి ప్రారంభించిన అచ్చంపేట విలేజ్ ప్రీమియర్ లీగ్ 3, సి వి కె ఎ పిపిఎల్, క్రికెట్ టౌర్నమెంట్ నిర్వహించారు. ముగింపు రోజు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం సాయంత్రం మ్యాచ్ లో గెలుపొందిన విజేతలకు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ చేతుల మీదుగా బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... యువత క్రీడలో పాల్గొని క్రీడల వల్ల మానసిక ఉల్లాసం పెంపొందుతాయని అన్నారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, ప్రతి క్రీడాకారుడు గెలుపు కోసం కృషి చేయాలన్నారు. క్రీడలతో చెడు అలవాట్లకు దూరమవుతారని, యువత క్రీడల వైపు ఆసక్తి చూపాలన్నారు. ఫైనల్ మ్యాచ్ భీమ్ వారియర్స్ జట్టు, ఆర్ ఆర్ వారియర్స్ జట్టు తలపడగా భీమ్ వారియర్స్ జట్టు విజయం సాధించారు. విజేతలకు మొదటి బహుమతి ఎంపీపీ అరుణ నరసింహారెడ్డి అందజేయగా, ద్వితీయ బహుమతి బొజ్జ అమరేందర్ రెడ్డి (ఎన్నారై) సహకారంతో విజేతలకు అందజేశారు. అదేవిధంగా మొదటి, రెండవ షీల్డ్ కప్పు ప్రతి మ్యాచ్ కి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్, మ్యాన్ ఆఫ్ ది సిరీస్ దాత యూత్ కాంగ్రెస్ నియోజకవర్గం వర్కింగ్ ప్రెసిడెంట్ క్యామ మల్లయ్య సహకారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ తో పాటు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి, తిప్పర్తి నరసింహారెడ్డి, సీనియర్ న్యాయవాది రాజేందర్, వైస్ ఎంపీపీ వెంకటేష్, ఉప్పునుంతల మాజీ సర్పంచు బాన్యానాయక్, రేణయ్య, దేవదారి కుంట తండా ఉపసర్పంచ్ జైపాల్, క్రికెట్ టౌర్నమెంట్ నిర్వాహకులు గోవింద్ సింగ్, రతన్ సింగ్, రాత్లావత్ కృష్ణ, రమేష్, మత్య, రాందాస్, క్రీడాకారులు అభిమానులు పాల్గొన్నారు.

నెల రోజుల ప్రభుత్వంపై మాజీ మంత్రి విమర్శలు హాస్యాస్పదం..

-జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నకినమోని వెంకటయ్య యాదవ్..

నవ తెలంగాణ- వెల్దండ

తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన నెలరోజుల కాంగ్రెస్ ప్రభుత్వం పై మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి విమర్శలు చేయడం హాస్యాస్పద గా ఉందని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నకినమోని వెంకటయ్య యాదవ్ అన్నారు. శుక్రవారం ఉమ్మడి వెల్దండ మండలంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పదేళ్ల అధికారంలో ఉండి ఎక్కడి సమస్యలు అక్కడే గాలికి వదిలేసిన మిమ్మల్ని చూస్తే గురిగింజ తన నలుపును మరిచి ఎదుటివారిని వెక్కిరించినట్టు అనే చందంగా ఉందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ నాయకత్వంలో ప్రభుత్వం ఏర్పడి 30 రోజులు మాత్రమే గడిచిందని కాంగ్రెస్ పాలన లో బడుగు బలహీన వర్గాలకు ఒకరోజు ఆలస్యమైన సంక్షేమ పథకాల లబ్ధి తప్పనిసరిగా చేరుతుందన్నారు. గత ఐదేళ్లలో రుణమాఫీ చేయలేని టిఆర్ఎస్ మంత్రులు నెల రోజుల ప్రభుత్వంలో రుణమాఫీ గురించి అడగటం ఏంటని ఆయన ప్రశ్నించారు. వ్యవసాయ శాఖ మంత్రిగా చిత్తశుద్ధిగా పని చేసి రుణమాఫీ పూర్తి చేసి రైతులు అప్పుల ఊబి నుండి బయటపడే వారిని ఆయన దుయ్యబట్టారు. రైతు బంధులో చిన్న , రైతులను విస్మరించి, పెద్ద పెద్ద భూస్వాములకే లబ్ధి చేకూర్చారని విమర్శించారు. అలాంటి మీరు నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం పై హామీలు నెరవేర్చరని ఆలస్యమైందని అనడం మి విజ్ఞతకు వదిలేస్తున్నామని అన్నారు. ప్రభుత్వం ప్రజలందరికీ లబ్ధి చేకూరే విధంగా ఆరు గ్యారెంటీల పథకలు స్వీకరించిందని అన్నారు. ఆరు గ్యారంటీ పథకాలతో పాటు ప్రతి ఒక్క లబ్ధిదారునికి సంక్షేమ అందుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మండల నాయకులు పాల్గొన్నారు.

వెంకటయ్య యాదవ్‌కు ఘన సన్మానం..

నవతెలంగాణ వెల్దండ

వెల్దండ ఉమ్మడి మండల పరిధిలోని జూపల్లి గ్రామానికి చెందిన నకినమోని వెంకటయ్య యాదవ్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా చారగొండ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బలరాం గౌడ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మహేందర్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పూలమాలలు వేసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొడ్డు దశరథం, సహదేవ్, లక్ష్మణ్ గౌడ్, మల్లికార్జున్ సత్తార్, కృష్ణయ్య, రమేష్ నాయకులు తదితరులు ఉన్నారు.

మృతుని కుటుంబాన్ని పరామర్శించిన జెడ్పీటీసీ

పెద్దకొత్తపల్లి : మండల పరిధిలోని మారెడమాన్ దీన్నే గ్రామానికి చెందిన కాట్రాజ్ కృష్ణయ్య కుమారుడు కాట్రాజ్ రామకృష్ణ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మృతి చెందాడు. ఇట్టి విషయం తెలిసిన జెడ్పిటిసి మేకల గౌరమ్మ చంద్రయ్య యాదవ్ మృతుని ఇంటికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగడ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వీరపాగ అరవింద్ గారు, వార్డు మెంబర్ గ్రామ ప్రజలు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

బండలాగు పోటీల గోడ పోస్టర్ల విడుదల

నవ తెలంగాణ- పెద్దకొత్తపల్లి

మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో శుక్రవారం స్థానిక సర్పంచ్ ఆ దేర్ల వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ దండు నరసింహ, సంఘం నాయకుల ఆధ్వర్యంలో వృషభ రాజుల బండలాగు పోటీల గోడ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా అంతర్ రాష్ట్ర వృషభ రాజుల న్యూ కేటగిరి బండలాగు పోటీలను రైతు సంఘం ఆధ్వర్యంలో ఈనెల 15వ తేదీ సోమవారం జిడిపి హై స్కూల్ గ్రౌండ్ లో నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ క్రింది నెంబర్ల 9440623714, 8985202772, 9985888481 సంప్రదించాలని వారు కోరారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించాలి

• కేంద్ర ప్రభుత్వ జలశక్తి శాఖ జాయింట్ సెక్రటరీ -రాజ్ కుమార్ మిశ్రా ఐఏఎస్

నవతెలంగాణ కందనూలు

2047 సం. నాటికి భారత్ ఒక మహా శక్తివంతమైన దేశంగా నిలవనున్నదని, కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలు అవగాహన కలిగి వినియోగించుకోవాలని, అధికారులు, ప్రభుత్వ యంత్రాంగం అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అందుకే ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని కేంద్ర ప్రభుత్వ జలశక్తి శాఖ జాయింట్ సెక్రెటరీ, శ్రీ రాజకుమార్ మిశ్రా అన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగపరచుకొని గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతి మహిళ లక్షాధికారి కావడమే భారత ప్రభుత్వ, గౌరవ దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీఉద్దేశమన్నారు. శుక్రవారం నాగర్ కర్నూలు జిల్లా వెల్దండ మండలంలోని గ్రామపంచాయతీ పరిధిలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర లో భాగంగా నిర్వహించిన గ్రామసభ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వ ప్రజాశక్తి శాఖ జాయింట్ సెక్రెటరీ,రాజ్ కుమార్ మిశ్రా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర కార్యక్రమం సందర్భంగా హాజరైన ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.భారత ప్రభుత్వం, రాష్ట్రాల భాగస్వామ్యంతో, పారిశుద్ధ్య సౌకర్యాలు, అవసరమైన ఆర్థిక సేవలు, ఎల్పిజి కనెక్షన్లకు ప్రాప్యత, పేదలకు గృహాలు, ఆహార భద్రత వంటి ప్రాథమిక సౌకర్యాలను అందించడానికి దాని ప్రధాన పథకాల ద్వారా సంతృప్త మిషన్లో చురుకుగా నిమగ్నమై ఉందన్నారు.సరైన పోషకాహారం, నమ్మకమైన ఆరోగ్య సంరక్షణ, స్వచ్ఛమైన తాగునీరు, నాణ్యమైన విద్య తదితర అవసరమైన సేవలను అర్హులైన లబ్దిదారులందరికీ అందుబాటులో ఉంచడం భారత ప్రభుత్వ లక్ష్యమన్నారు. భారత ప్రభుత్వం అందించే పథకాలను సులభతరం చేయడానికి



పౌరులకు లభించే ప్రయోజనాలు మరియు వివిధ సౌకర్యాల గురించి అవగాహన కల్పించడం ఇందులో మరొక దశ అని అన్నారు. సంక్షేమ పథకాల ప్రయోజనాలను అర్హులందరికీ అందేలా అవగాహన కల్పించడంతో పాటు కోట్లాది మంది పౌరుల నిర్లక్ష్య భావనను దూరం చేయడం ఈ యాత్ర లక్ష్యం అన్నారు. 2047 నాటికి స్వావలంబన మరియు అభివృద్ధి చెందిన భారతదేశం యొక్క లక్ష్యాన్ని సాధించడం, భారత ప్రభుత్వ పథకాల సంతృప్తతను సాధించడం, పేద ప్రజలకు పథకాలు చేరుకోవడంపై దృష్టి సారించడం యాత్ర లక్ష్యం అని,వివిధ పథకాల కింద అర్హులై ఉండి, కానీ ఇప్పటివరకు ప్రయోజనాలను పొందని బలహీన వర్గాలను చేరుకోవడానికి సమాచార వ్యాప్తి మరియు పథకాల గురించి అవగాహన కల్పించాలన్నారు.వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర అన్ని సంక్షేమ పథకాల ప్రయోజనాలను చివరి మైలు ప్రజల వరకు చేరేలా లక్ష్యంగా సాగుతోందని మరియు దేశంలోని ఏ అర్హతగల వ్యక్తి కూడా అభివృద్ధి పయనానికి దూరంగా ఉండకూడదని, పేదలు వెనుకబడితే దేశం సుభిక్షంగా ఉండదని, భారత ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాల ద్వారా పేదలను సమ్మిళిత అభివృద్ధి యొక్క ప్రధాన స్రవంతిలోకి తీసుకురావడమే లక్ష్యం అని గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వ నిర్దేశాలు మేరకు పి ఎం కిసాన్ యోజన, ఫసల్ బీమా యోజన, ఆయుష్మాన్ భారత్, పీ ఎం పోషణ అభియాన్, పీఎం ఆవాస్ యోజన గ్రామీణ, పట్టణ ప్రజలకు గృహ వసతి, పీఎం పెన్షన్, అటల్ పెన్షన్ వంటి తదితర బృహత్తర కార్యక్రమాలను అమలు చేస్తున్నామని తెలిపారు.

పీఎం విశ్వ కర్మ యోజన, అమృత్ సరోవర్, జల జీవన్ మిషన్,

అభివృద్ధి పథకాలు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వాటిని ప్రజలకు అందించేలా కృషి చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వ అధికారులకు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. మన సంకల్పం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ప్రతిజ్ఞను నిర్వహించారు. వివిధ బ్యాంకర్లు, శిశు సంక్షేమ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, మెప్మా, డిఆర్డిఎ, వ్యవసాయ శాఖ, పౌర సరఫరాల శాఖ తదితర శాఖలు ఏర్పాటు చేసిన కేంద్ర ప్రభుత్వ పథకాల స్టాల్ ను ఆయన సందర్శించారు.కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్ధి పొంది వారి జీవన ప్రమాణాలను పెంపొందించుకుని ఆదర్శంగా నిలిచిన లబ్దిదారులను ఆయన సన్మానించారు.ఈ కార్యక్రమంలో , నాబార్డ్ డిడిఎం నిఖిల్ పాండే, ఎస్బిఐ బ్యాంక్ రీజినల్ మేనేజర్ వెంకట్ నారాయణ, పిడి డిఆర్డిఏ నర్సింగ్ రావు, వికసిత్ యాత్ర జిల్లా నోడల్ అధికారి, కౌశల్ కిషోర్ పాండే, మండల వైద్య అధికారి, డాక్టర్ స్వరూప, వెల్దండ గ్రామ సర్పంచ్, భూపతి రెడ్డి, వివిధ శాఖల అధికారులు బ్యాంక్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రానున్న వేసవిలో జిల్లాలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు చేపట్టాలి : కలెక్టర్

కందనూలు : రాబోయే వేసవిలో జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలు, మున్సిపాలిటీల్లో నీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని నాగర్ కర్నూలు కలెక్టర్ పి.ఉదయ్ కుమార్ మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. తాగునీటి వేసవి ప్రణాళికపై శుక్రవారం నాగర్ కర్నూల్ కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ మీటింగ్? హాల్? లో ఆర్‌డబ్ల్యుఎస్, మిషన్ భగీరథ, విద్యుత్ అధికారులతో సమీక్ష నిర్వహించారు.నాలుగు మున్సిపాలిటీల్లో 86 వార్డులు, 20 మండలాల్లోని 726 గ్రామాల్లో నీటి వనరులను ఒక్కో ఏఈ తో కలెక్టర్ స్వయంగా అడిగి తెలుసుకున్నారు.ఏ గ్రామంలో ఏ సమస్యతో త్రాగునీరు సరఫరా కావడం లేదు అందుకు కావాల్సిన మరమ్మత్తుల నిధుల అంచనాను సైతం సమావేశంలో కలెక్టర్ నిర్ధారించారు. జిల్లావ్యాప్తంగా ఎక్కడైనా గ్రామాల్లో మరమ్మత్తులకు అవసరమైన పనులను వెంటనే చేపట్టి పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.పైపులను ఇతర చిన్న చిన్న మరమ్మత్తులకు కావలసిన రూ. 1 కోటి 50 లక్షల నిధులను మంజూరు చేయనున్నట్లు ఆయన తెలిపారు.ఎక్కడైనా గ్రామాల్లో విద్యుత్ సమస్యలు ఉంటే వెంటనే ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ ఎస్సీ లీలావతిని కలెక్టర్ ఆదేశించారు. గ్రామాల్లో పనిచేసే లైన్మెన్ల నీటి వృధా కాకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా 20 మండలాల్లోని 726 గ్రామాలలో 1,92,338 కుటుంబాలు, నాగర్ కర్నూల్ మున్సిపాలిటీలో 10,625 కుటుంబాలు, కల్వకుర్తి మున్సిపాలిటీలో 9672 కుటుంబాలు, అచ్చంపేట మున్సిపాలిటీలో 7200 కుటుంబాలు, కొల్లాపూర్ మున్సిపాలిటీలో 6500 కుటుంబాలు



ఉన్నాయని, ప్రతిరోజుకు గ్రామస్థాయిలో 100 లీటర్లు పట్టణ స్థాయిలో 135 లీటర్ల చొప్పున త్రాగునీటిని అందించాలని, ఒక నెలకు 0.7 టీఎంసీ నీరు జిల్లాలో త్రాగునీటి అవసరాలకు తప్పనిసరిగా వినియోగించాలని కలెక్టర్ సూచించారు.రానున్న ఏడు మాసాల పాటు త్రాగునీటి అవసరాలకు కావలసిన 5 టీఎంసీలన్నీటిని శ్రీశైలం రిజర్వాయర్లు ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు.నాగర్ కర్నూలు జిల్లాలోని 88 చెంచు గ్రామాల్లోని ప్రజలకు నీటి ఎద్దడికి కావలసిన పక్కా ప్రణాళికను రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు.ప్రతి చెంచుగూడెం లోని ప్రజలకు త్రాగునీటి అవసరాలకు కావలసిన ఏర్పాట్లను ఇప్పటినుండే పనులు ప్రారంభించి పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీ కుమార్ దీపక్, మహబూబ్నగర్ సర్కిల్ మిషన్ భగీరథ సూపరిండెంట్ ఇంజనీర్ కే వెంకటరమణ, జిల్లా పంచాయతీ అధికారి కృష్ణ, ఎలక్ట్రిసిటీ ఎస్సీ లీలావతి, మిషన్ భగీరథ ఈఈలు శ్రీధర్ రావు, సుధాకర్ సింగ్, మిషన్ భగీరథ డిఈలు హేమలత, మల్లేశ్వరరావు, సురేష్, సుదర్శన్ ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతోనే మానసిక ఉల్లాసం

నవతెలంగాణ- వెల్దండ

క్రీడలు క్రీడాకారులలో మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని కాంగ్రెస్ పార్టీ నాయకులు సంజీవ్ కుమార్ యాదవ్ అన్నారు. శుక్రవారం వెల్దండ మండల పరిధిలోని శంకర్ కొండ తండాలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించారు. మండల స్థాయి క్రికెట్ పోటీలను గ్రామ సర్పంచ్ కోమిటి , జిల్లా కాంగ్రెస్ నాయకులు నారాయణ నాయక్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సంజీవ్ యాదవ్ మాట్లాడుతూ.. పండుగల సందర్భాల్లో ప్రధానంగా గ్రామాలలో ఆటల పోటీలు నిర్వహించడం వల్ల ప్రతి ఒక్కరికి క్రీడల ప్రాముఖ్యత తెలుస్తుందన్నారు. క్రీడలలో పాల్గొని క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించాలన్నారు. ఓడినవారు గెలుపు కోసం ప్రయత్నం చేయాలని , గెలిచినవారు మరోసారి అత్యుత్తమ ప్రతిభ కనబరిచేందుకు ప్రయత్నం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ రవీందర్ నాయక్ , లింగారెడ్డిపల్లి గ్రామ ఉపసర్పంచ్ ఆలీ ,వార్డు సభ్యులు గోప్య నాయక్ , రాములు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వామి వివేకానంద జయంతి

నవతెలంగాణ- కల్వకుర్తి

స్వామి వివేకానంద జయంతిని పట్టణంలో పలువురు ఘనంగా జరుపు కున్నారు. మహబూబ్ నగర్ చౌరస్తాలో క్లాస్మేట్ క్లబ్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు రామకృష్ణ, క్లాస్మేట్ క్లబ్ జిల్లా కార్యదర్శి లక్ష్మీనరసింహారావు తదితరులు స్వామి వివేకా నంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివా ళులు అర్పించారు. కార్యక్రమంలో నాయకులు చిగుళ్లపల్లి శ్రీధర్, బాదంరఘు, నర్సిరెడ్డి, పాల్గొన్నారు.

పదర : పదర మండల కేంద్రంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలను వివేకానంద మండల అధ్యక్షులు ప్రశాంత్ చారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. చౌరస్తాలో స్వామి వివేకానంద విగ్రహానికి ముందుగా పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం ప్రభుత్వ దావకాణాలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ప్రవీణ్ కుమార్, వివేకనంద మండల అధ్యక్షులు ప్రశాంత్ చారి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రామ లింగయ్య యాదవ్, బీఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ హోలీ శ్రీనివాసులు, నాయకులు ముత్యాలు, వెంకటయ్య, అనిల్ కుమార్, రమేష్, అజయ్, షరీఫ్, శేఖర్ పాల్గొన్నారు.

తిమ్మాజిపేట : వివేకానంద స్వామిని నేటి యువత స్ఫూర్తి గా తీసుకోవాలని గ్రామ సర్పంచ్ వేణుగోపాల్ గౌడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో వివేకానంద స్వామి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వేణుగోపాల్ గౌడ్,ఎంపీటీసీ లీలావతి, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు జోగు ప్రదీప్ ఉప సర్పంచ్ ఇబ్రహీం గ్రామస్తులు వేణు స్వామి రమకాంత్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు దామోదర్ రెడ్డి వెంకటయ్య యువత పాల్గొన్నారు.

వెల్దండ : స్వామి వివేకానంద జయంతి సందర్భంగా యువ శక్తి యువజన సంఘం పెద్దాపూర్, రెడ్ క్రాస్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. అలాగే వెల్దండ మండల కేంద్రంతోపాటు ఆయా గ్రామాలలో వివేకానంద జయంతి పురస్కరించుకొని విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.కార్యక్రమంలో సభ్యులు దుర్గాపురం యాదయ్య,వరికుప్పల కొండలు, శివరాం యాదవ్ , శ్రీనివాస్ గౌడ్ , వరికుప్పల శివ, పోలే సురేష్, కొమ్మగోని శివ గౌడు, లింగంశివ, పసుపుల రాఘ వేందర్, హరీష్ యాదవ్, ఎండి షకీల్ బాబా ,కుమార్‌బాలకృష్ణ , కానుగుల బాలకృష్ణ , సర్వేష్ , కొమ్మ గోని శరత్ ,మాడుగుల రవితేజ ,గోవర్ధన్ గౌడ్ , వినోద్ , పోలే రాజేష్, అలాగే అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి : ప్రపంచ మేధావి ప్రపంచ మహాసభలో భారతదేశ ఖ్యాతిని నిలిపిన వివేకానందుని యువత స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని స్థానిక సర్పంచ్ ఆదేర్ల వెంకటేశ్వర్ రెడ్డి ,మాజీ ఎంపీటీసీ దండు నరసింహ, లక్ష్మీ కాంత్ రెడ్డి యువతకు సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో జాతీయ యువజన దినోత్సవ సందర్భంగా వివేకానంద 162వ జయంతి వేడుకలను యూనివర్సల్ యూనియన్ మండల అధ్యక్షుడు వెంకటయ్య ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ శశికళ శివశంకర్, సింగిల్ విండో డైరెక్టర్ దండు చంద్రయ్య మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తగిలి కృష్ణయ్య, తగిలి వెంకటస్వామి, మాజీ ఎంపీటీసీ అశోక్ రెడ్డి, తగిలి బాలస్వామి, సీఎం యూనియన్ సభ్యులు పృథ్వీరాజు, నాగరాజు, కృష్ణం రాజు, బెట్టరి నాగరాజు, ఈశ్వర్, కృష్ణ,క్యామ ఓంకార్,రెడ్డి గడ్డంనాగరాజు పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

కందనూలు : యువతకు స్వామి వివేకానందుని ఆలోచనలు, ఆశయాలు స్ఫూర్తిదాయకమని పంచగవ్య విద్యాపీఠం డైరెక్టర్ ప్రో. ప్రసాద్ అన్నారు.జిల్లా యువజన మరియు క్రీడల శాఖ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 122వ జయంతిఉత్సవాన్ని పురస్కరించుకొని కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ప్రో. ప్రసాద్ . ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగ సంఘం కార్యాలయం రాధాకృష్ణ భవన్ లో జిల్లా అధ్యక్షులు జే. రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో స్వామీ వివేకానంద జయంతిని నిర్వహించారు.కార్యక్రమంలో జిల్లా డిఆర్డిఏ పిడి నర్సింగరావు ,జిల్లా భూగర్భ జల వనరుల శాఖ అధికారిని రమాదేవి జిల్లా విద్యాశాఖ అధికారి డా. గోవిందరాజులు, జిల్లా అడ్మిని స్ట్రేటివ్ ఆఫీసర్ చంద్రశేఖర్, జిల్లా చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ భూపాల్ రెడ్డి, సూపరిండెంట్ జాకీర్ అలీ,జిల్లా యవజన క్రీడల శాఖ అధికారి సీతా రాం, కృష్ణయ్య ,వివేకానంద వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు జి. రామ కృష్ణ, సంపత్ కుమార్,అధికారులు, వీరేశ లింగం, జగన్మోహన్ రావు, జగన్మోహన్, ఫిజిక్స్ అరుణ్ కుమార్,సంతోష్, శ్రీనివాసులు, రవికిరణ్ రెడ్డి,శ్రీను తదితరులు ఉన్నారు.

ఊరుకొండ : స్వామి వివేకానందుడి అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని మాజీ సర్పంచ్ మేకల శ్రీనివాసులు పిలుపునిచ్చారు. శుక్రవారం ఊరుకొండ మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని నవ భారతి అసోసియేషన్ ఫర్ ఎడ్యుకేషన్ హెల్త్ గేమ్స్ ఆర్సెంట్ అండ్ రూరల్ డెవలప్మెంట్ ఊరుకొండ వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద విగ్రహనికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, వివిధ ప్రాంతాలకు సంబంధించిన పెద్దలు, యువతీ యువకులు, తదితరులు పాల్గొన్నారు.

15న చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు

నవతెలంగాణ- వంగూరు

వంగూరు మండలంలోని అన్నారం గ్రామంలో ఈనెల 15,16 రెండు రోజులపాటు చెన్నకేశవ స్వామి ప్రారంభం కానున్నాయని ఆలయ కమిటీ పెద్దల తరఫున ఎమ్మెల్యేకు ఉత్సవాల ఆహ్వాన పత్రిక అందజేసి ఆహ్వానించారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పంది ంచి తప్పకుండా వస్తానని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు మెరుగు రంగారెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ నారిమల్ల గోపాల్, వైస్ చైర్మన్ నారిమల్ల చిన్న చెన్నయ్య పూజారి నారిమల్ల చెన్నయ్య, సలహాదారులు నారిమల్ల వెంకటస్వామి, నారిమల్ల పద్మయ్య గ్రామస్తులు దండుగుల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

అభయహస్తం దరఖాస్తులు ఆన్‌లైన్‌లో నమోదు పూర్తి

నవతెలంగాణ- బిజినేపల్లి

బిజినపల్లి మండలంలో అభయహస్తం దరఖాస్తులను ఆన్‌లైన్‌లో 100శాతం పూర్తి చేసామని బిజినపల్లి మండల ప్రత్యేక అధికారి రమాదేవి తెలిపారు.మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహిస్తున్న అభయహస్తం దరఖాస్తులను ఆన్‌లైన్ ప్రక్రియను ఎంపీడీవో కృష్ణతో కలిసి ఆమె పరిశీలించారు.ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి మాట్లాడుతూ బిజినపల్లి మండలంలోని 35 గ్రామాల్లో మొత్తం 22వేల 282 అభయహస్తం దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నేటితో ఆన్‌లైన్ ప్రక్రియ పూర్తి చేస్తున్నట్లు చెప్పారు. దరఖాస్తులను పంచాయితీ కార్యదర్శులు, కంప్యూటర్ ఆపరేటర్లు, మండల కార్యాలయ సిబ్బంది సహకారంతో ఆన్‌లైన్ నమోదు పూర్తి చేయడం జరిగిందన్నారు.రేషన్ కార్డు ఇతర అవసరాల కోసం 7588 దరఖాస్తులు వచ్చాయని వాటిని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నమోదు ప్రక్రియను తర్వాత కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజినపల్లి మండల ఎంపీడీవో కృష్ణ ఎంపీఓ రాముల నాయక్ తదితరులు పాల్గొన్నారు.

దొంగతనాన్ని చేధించిన పోలీసులు

నవతెలంగాణ- కందనూలు

నాగర్ కర్నూలు జిల్లా కల్వకుర్తి పరిదిలో పలూ దొంగతనాలకు సంబంధించి భారి మొత్తంలో పంచలోహ విగ్రహాలను భంగారు ఆభరణాలను బైకులను స్వాదినం చేసుకున్న పోలీసులు గత కోన్నిరోజుల క్రితం కల్వకుర్తి పట్టణంలోని వెంకటేశ్వర ఆలయంలో దొంగిలించిన పంచలోహవిగ్రహాలు మరియు బంగారు ఆభరణాలను స్వాదినం చేసుకున్న పోలీసులు 1.6 తులాల బంగారు ఐదు బైకులు,21.9 తులాల సిల్వర్ 58.84 కేజీ బ్రాస్ ఐటమ్స్ కలిపి మొత్తం 4లక్షల 50 వేల విలువ కలిగిన పంచలోహ విగ్రహాలను స్వాధీనం చేసుకున్నారు. నలుగురు నిందుతులను అరెస్ట్ చేసి రిమాండ్ తరలించారు. మిగతా నలుగురు నిందితుల కొరకు ప్రత్యేక బృందాల ద్వారా గాలిస్తున్నామని జిల్లా ఎస్పి వైభవ్ గైక్వాడ్ అన్నారు.ఈ కార్యక్రమంలో కల్వకుర్తి డిఎస్పి పార్థసారధి, పి ఆంజనేయులు, సీఐ ఎస్ఐ రమేష్ రాజు చిరంజీవి, ఎండి నిజాముద్దీన్ పాల్గొన్నారు.

గెజిటెడ్ ఉద్యోగుల సంఘం డైలీ ఆవిష్కరణ

నవతెలంగాణ కందనూలు



నాగర్ కర్నూల్ జిల్లా సహకార శాఖ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం 2024 సంవత్సరం డైలీ ఆవిష్కరణ కార్యక్రమం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నాగర్ కర్నూల్ మీటింగ్ హాల్ నందు జరిగినది ఇట్టి కార్యక్రమానికి నాగర్ కర్నూల్ జిల్లా సహకార గెస్ట్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు శ్రీ ఎం పద్య నాయక్ జిల్లా సహకార అధికారి నాగర్ కర్నూల్ మరియు శ్రీ రఘునందన్ రావు జిల్లా సహకార ఆడిట్ అధికారి కార్యదర్శి శ్రీ ఎం రవికుమార్ కోశాధికారి శ్రీ బి మధు మరియు సహకార శాఖ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు జి గోవర్ధన్ గౌడ్ కార్యదర్శి వి పురుషోత్తమరావు జిల్లా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల అధ్యక్షులు రాజ వర్ధన్ రెడ్డి కార్యదర్శి రామ్మోహన్ మరియు జిల్లా సహకార గెజిటెడ్ మరియు నాన్ గెజిటెడ్ ఉద్యోగులు సంఘ సీఈవోలు పాల్గొన్నారు

నూతనంగా ప్రైవేటు జూనియర్ కళాశాలల యజమానుల కమిటీ ఎన్నిక

నవతెలంగాణ కందనూలు

ఉమ్మడి పాలమూరు జిల్లా తెలంగాణ ప్రైవేటు జూనియర్ కళాశాలల యజమానుల సంఘం సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షునిగా పి శ్రీనివాసులు నాగర్ కర్నూల్ ప్రధాన కార్యదర్శిగా రమేష్ గౌడ్ మహబూబ్నగర్ ఉపాధ్యక్షులుగా దైనదినం ఆత్మకూర్ వెంకటేశ్వరరావు మరికల్ కె రామకుమార్ వనపర్తి ఎన్నుకున్నారు ఈ సందర్భంగా ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు మాట్లాడుతూ జూనియర్ కళాశాలలో గత సంవత్సరం పేరుకుపోయిన స్కాలర్ షిప్లను ప్రభుత్వం వెంబడే విడుదల చేయాలని కళాశాలలు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై పోరాటం చేస్తూ ఎల్లవేళలా అందరికి అందుబాటులో ఉంటానని అన్నారు.

ఉప ముఖ్యమంత్రిని కలిసిన కాంగ్రెస్ యువ నాయకులు.

నవతెలంగాణ- వంగూరు



నేరుగా ప్రజా భవన్ కు వెళ్లి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను వంగూరు మండల కాంగ్రెస్ యువ నాయకులు తాండోజీ వంశీ, ఎండి ఖలీల్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప వచ్చాను ఇచ్చారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి వ్యవసాయ మంత్రి సానుకూలంగా స్పందించి కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం యువకులు ప్రధాన పాత్ర పోషించారని వారు అభినందించారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడిన యువకులకు ఫలితం తో పాటు గౌరవం కూడా లభిస్తుందని, యువకులు ఎవరు కూడా తొందరపాటు ఉండకూడదని వారు సూచించారు.

ఆసుపత్రి సేవలను సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే



నారాయణపేటటౌన్ : ప్రభుత్వాసుపత్రి సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి అన్నారు. శుక్రవారం ప్రభుత్వాసుపత్రిలో కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి ల్యాప్రోస్కోపిక్ యూనిట్‌ను ప్రారంభి ంచారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు ప్రభుత్వ వైద్యంపై నమ్మకంతో ఆసుపత్రికి వస్తారని, వారికి విరివిగా సేవలందించాలని అన్నారు.కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లా డుతూ ప్రభుత్వం పేదలకు ఉచితంగా వైద్యం అందించేందుకు అన్ని రకాల వసతులు కల్పించడం జరిగిందని, ప్రభుత్వ ఆసుపత్రులను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ , వైద్య సిబ్బంది, , కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బస్సు సౌకర్యం కల్పించాలని.. ఆర్టీసీ డీఎంకు వినతి



ఊట్కూర్ : తమ గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ మండలంలోని ఓబ్లాపూర్ కాంగ్రెస్ నాయకులు ,గ్రామ ఉపసర్పంచ్ వెంకటేష్‌గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం నారాయణపేట ఆర్టీసీ బస్సు డిపో మేనేజర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ గ్రామానికి బీటీ రోడ్డు ఉన్న బస్సు సౌకర్యం లేకపోవడంతో ప్రయాణి కులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే డిపో అధికారులు స్పందించి తమ గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని ఆర్టీసీ డిపో మేనేజర్ కి వినతిపత్రం అందజేసినట్లు పేర్కొన్నారు. ఇందుకు ఆర్టీసీ డిపో మేనేజర్ సానుకూలంగా స్పందించారని తెలిపారు. వినతి పత్రం అందజేసిన వారిలో అంజప్ప , గోవిందు , బాలప్ప , రాఘవేందర్ గౌడ్ , మహేష్ కుమార్ , వెంకటేష్ గౌడ్ , మంతెష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సవరణకు వచ్చిన ఫారాలను..

పరిశీలించి నమోదు చేయాలి : అదనపు కలెక్టర్

ఊట్కూర్ : ఓటర్ జాబితా సవరణకు వచ్చిన ఫారం 6, 7, 8 పరిశీలించి నమోదు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ మయాంకు మిట్టల్ అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో బీఎల్ ఓ , సూపర్వైజర్లతో ఓటర్ జాబితా సవరణలపై మాట్లాడారు. ఫారం 6, 7, 8 వచ్చిన వాటిని ఫీల్డ్ వెరిఫికేషన్ చేసి ఓటర్ నమోదు మార్పు చేర్పులు చేయాలని సూచించారు. నూతన ఓటర్ జాబితా వచ్చేవరకు పూర్తి చేయాలన్నారు.అలాగే మండలంలోని పెద్దపొర్ల గ్రామంలో గ్రామ పంచాయతీ రికార్డులు జిల్లా అదనపు కలెక్టర్ మాయంక్ మిత్త ల్ తనిఖీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో తహసీల్దార్ శివ , శ్రీనివాస్ తహసీల్దార్ కార్యాలయ అధికారులు, బీఎల్‌వోలు, మండల అధికారులు స్థానిక పంచాయత్ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు

మొక్కలు పెరిగేటట్లు చూడాలి..

నర్సరీలో 100శాతం మొక్కలు పెరిగే విధంగా చూడాలని నారా యణపేట జిల్లా అదనపు కలెక్టర్ మాయం క్ మి త్తల్ అన్నారు. శుక్రవారం మండలంలోని పెద్దపొర్ల , చిన్న పొర్ల గ్రామాలలోని నర్సరీలను జరుగు తున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ ఫీడర్ ఛానల్ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా నారాయణపేట జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధి పనులు కూలీల సంఖ్య పెంచాలన్నారు. నర్సరీలో జరుగుతున్న పనులను పరిశీలించారు. ప్రతి నర్సరీలో వందశాతం మొక్కలు పెరిగే విధంగా చూడాలన్నారు. తదితర అంశాలపై సలహాలు సూచనలు చేశారు. పనులను చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమేష్ కుమార్, ఇన్చార్జి ఏపీఓ శ్రీనివాస్ , టెక్నికల్ అసిస్టెంట్ గోపాల్ , చిన్న పొర్ల గ్రామ పంచాయత్ కార్యదర్శి శివలీల , సర్పంచ్ మాలిపటల్ రవీందర్ రెడ్డి, ఉపాధి మెట్లు తదితరులు పాల్గొన్నారు.

ఊరెళ్లే వారు.. తగు జాగ్రత్తలు తీసుకోవాలి

- ఎస్సై రమేష్

అలంపూర్ : సంక్రాంతి పండుగ సందర్భంగా ఊర్లకు వెళ్లే వాళ్ళు తగు జాగ్రత్తలు తీసుకోవాలని శుక్రవారం ఎస్ఐ ఎమ్. రమేష్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రతీ ఇంటి యజమాని అధిక మొత్తంలో నగలు, డబ్బులు ఇంట్లో ఉంచరాదని, ఇంటి దగ్గర కనీసం ఒక్కరైన ఉండడం మంచిదని, ఇళ్లకు నాణ్యమైన తాళాలు వేసి ఊళ్ళకు వెళ్లాలని సూచించారు. పాఠశాలల నుంచి పండగ సెలవులకు వచ్చిన పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలని, గాలిపటాలు ఎగురవేసే సమయంలో విద్యుత్ తీగలకు తగిలే ప్రమాదం ఉంటుందని, రక్షణ లేని మిద్దెలపై పిల్లల్ని ఎక్కకుండా చూసుకోవాలని అన్నారు. తెగిపోయిన గాలి పటాలను తీసుకోవడానికి వెళ్లి పిల్లలు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంటుందని, పిల్లలపై తల్లిదండ్రులు నిగా ఉంచాలని, బాలికల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.

బీటీ రోడ్డు మంజూరు చేయాలని ..

ఎమ్మెల్యేకు వినతి



ఊట్కూర్ : తమ గ్రామానికి బీటీ రోడ్డు మంజూరు చేయాలని శుక్రవారం మక్తల్ నియోజవర్గ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరిని మండలంలోని కొత్తపల్లి గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ధన్వాడ నుంచి కొత్తపల్లి బిజ్వార్ నుంచి కొత్తపల్లి , కొత్తపల్లి నుంచి మంత్రోనిపల్లి ఎటువైపు వెళ్లిన మట్టిరోడ్డే ఉండడంతో సంవత్సరాల తరబడి ప్రజలు, వహనాదారుల రాకపోకలకు ఇబ్బందికరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.108 వాహనానికి రాకపోకలకు ఇబ్బందికరంగా మారిందని వాపోయారు.విద్యార్థులు చదువుల నిమిత్తం ధ న్వాడ, బిజ్వార్ నిత్యం సైకిల్‌పై వెళ్ళేలేని పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. గత పాలకులకు రోడ్డు విషయం తెలిపిన పరిష్కారం కాలేదని అ న్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తమ గ్రామానికి బీటీ రోడ్డు మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ స్తులు రామాంజనేయులు ,తిరుమలేష్ ,నక్క రామాంజనేయులు పాల్గొన్నారు.

సీసీరోడ్డు పనులు ప్రారంభం

ఊట్కూర్ : మండల కేంద్రంలోని గద్వాల్ గేరిలో సీసీరోడ్డు పనులను స్థానిక సర్పంచ్ సూర్యప్రకాశ్‌రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ గ్రామంలో దశలవారీగా అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయన్నారు. ఈ కార్యక్ర మంలో స్థానిక ఉపసర్పంచ్ ఈబాదుల్ రహమాన్, వార్డ్ మెంబర్ ఇస్మాయిల్, నాయకులు పొర్ల రహీం , మొహమ్మద్ అన్వర్ (హుటీ), మహమ్మద్ ఫజల్ (పర్ దే) గ్రామపంచాయతీ సిబ్బంది , పోలప్ప , తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి

- కళా బృందం పోలీసులు

ఊట్కూర్ : గ్రామాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని కళా బృందం పోలీసులు అన్నారు. శుక్రవారం మండలంలోని, మల్లెపల్లి గ్రామంలో పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో గ్రామస్తులకు సైబర్ నేరాలు, మత్తు పదార్థాల వల్ల జరిగే అనర్థాలు, అంటరానితనం, మూఢనమ్మకాలు, బాల్య వివాహాలు, షీ టీమ్స్, ట్రాఫిక్ చట్టాలు, సీసీ కెమెరాల పై మాటలు, పాటల రూపంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కళాబృందం సభ్యులు సురేందర్ గౌడ్ మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరగాళ్ల చూపే మోసపూరిత ఆశలకు గురి కాకుండా తస్మాత్ జాగ్రత్త పడాలని తెలిపారు. సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కి లేదా డయల్ 100 కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, గ్రామపెద్దలు, కళాబృందం సభ్యులు సురేందర్‌గౌడ్, శేఖర్, లింగన్న పాల్గొన్నారు.

ఆన్‌లైన్ నమోదు పూర్తి చేయాలి : ఎంపీడీఓ

ఉండవల్లి : ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదు పూర్తిచేసి శనివారం ఉన్నతాధికారులకు పంపేందుకు సిద్ధంగా ఉంచాలని మండల అభివృద్ధి అధికారి రమణరావు సూచించారు. శుక్రవారం మానవ-పాడు మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు 80 శాతం ఆన్లైన్ నమోదు చేసినట్లు 20 శాతం రేపటికల్లా పూర్తి చేయాలని ఆదేశించారు. రేషన్ కార్డు కోసం దరఖా చేసుకున్న వాళ్లని ప్రత్యేకంగా గుర్తించి లిస్ట్ నమోదు చేసుకొని ప్రభుత్వ ఆదేశాల మేరకు.. ఉత్తర్వులు అందిన వెంటనే రేషన్‌కార్డు అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామపంచాయతీలో నర్సరీలలో మొక్కలు పెరిగేందుకు ప్రతిరోజు నీళ్లు పోసి కాపాడాలన్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శులు క్రమం తప్పకుండా గ్రామంలో జరిగే పనులపై ఎప్పటికప్పుడు పరిశీలించి నివేదిక మండలస్థాయి అధికారులకు నివేదించాలని సూచించారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ రామకృష్ణ , సిబ్బంది పాల్గొన్నారు.



ఆసుపత్రి, కళాశాలను సందర్శించిన కలెక్టర్

ఊట్కూర్ : మక్తల్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని కలెక్టర్ కోయ శ్రీహర్ష , మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోస్టుమార్టంకు ప్రత్యేక గది ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ప్రభుత్వ కళాశాలను సందర్శించి కళాశాల ప్రాంగణాన్ని పరిశీ లించారు. కళాశాలకు అవసరమైన మరమ్మతులపై చర్చిం చారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కళాశాల వైద్యశాఖ బృందం పాల్గొన్నారు.

గ్రంథాలయం ప్రారంభం ..

మండలంలోని పంచదేవ్‌పహాడ్ గ్రామంలో గ్రంథాలయం ప్రారంభో త్సవానికి ముఖ్య అతిథులుగా కలెక్టర్ కోయ శ్రీహర్ష , మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రంథాలయాన్ని యువకులు,విద్యార్థులు, గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ,ఎమ్మెల్యేను గ్రామ స్తులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధి కారులు , స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





వివేకానందను ఆదర్శంగా తీసుకోవాలి

- ఎమ్మెల్యే విజయుడు, ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి

ఉండవల్లి : స్వామి వివేకానందను యువత ఆదర్శంగా తీసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే విజయుడు, ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని పుల్లూరు గ్రామంలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు మాట్లాడుతూ ప్రపంచ దేశాలకు సైతం గొప్ప జ్ఞానాన్ని అందించిన మహోన్నతమైన వ్యక్తి స్వామి వివేకానంద అని అన్నారు. మండలంలోని ఉండవల్లి, చిన్నందాలపాడు గ్రామాల్లో వివేకానంద విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సేవా సంఘం, వివేకానంద సేవా సంఘం, స్థానికులు, రైతు సంఘం పెద్దలు , ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



అలంపూర్‌లో



ఊట్కూర్‌లో..

అలంపూర్‌లో రక్తదాన శిబిరం

అలంపూర్ : స్వామి వివేకానంద 161 వ జయంతిని అలంపూర్ పట్టణంలో వివేకానంద యూత్ సొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మొదటగా స్వామి వివేకానంద విగ్రహానికి ఎమ్మెల్యే విజయుడు, యువజన సంఘం అధ్యక్షులు రజనిబాబు పూలమాలలు వేసి నివాళు లర్పించారు.అనంతరం దశబ్ద కాలంగా నిర్వహిస్తున్న రక్తదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అలంపూర్ పట్టణం, మండలంలోని పలు గ్రామాల నుండి యువకులు హాజరై 86 మంది యువకులు రక్తదానం చేసినట్లు అధ్యక్షులు రజిని బాబు తెలిపారు. పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు నిర్వహించిన చిత్రలేఖనం, వ్యాసరచనం, ఉపన్యాస పోటీలల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు దాతల సహకారంతో బహుమతులను, జ్ఞాపికలను అందజేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూత్ గౌరవాధ్యక్షులు పోలీస్ చిన్నయ్య, కార్యదర్శి రంగస్వామి, మున్సిపల్ వైస్ చైర్మన్ శేఖర్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ మోహన్ రెడ్డి, ఆలయ చైర్మన్ చిన్న కృష్ణయ్య, టిడిపి నాయకులు ఆంజనేయులు, జితేందర్ గౌడ్, వెంకటరామయ్య శెట్టి, సమ సమాజ సేవా సమితి డైరెక్టర్లు జి.రాజు, నరసింహ, ఉట్కూరు సర్పంచ్ అయ్యస్వామి, కళాశాల అధ్యాపకులు ఎస్.రాముడు, డి.రాజు, యువజన నాయకులు ప్రశాంత్, సంజీవ నాయుడు, ముస్తఫా, కామాక్షి, కరుణీందర్, మల్లికార్జున, భరత్ తదితరులు పాల్గొన్నారు.

ఊట్కూర్ : స్వామి వివేకానంద జయంతి సందర్భంగా మక్తల్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్వామి వివేకానంద జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మక్తల్ నియోజకవర్గ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి , స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు , ప్రజాప్రతినిధులు, అభిమానులు ప్రజలు పాల్గొన్నారు.

ఊట్కూర్ , బిజ్వార్ గ్రామాలలో ..

స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఊట్కూర్ మండల కేంద్రంలోని ఎల్బీనగర్ వీధిలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీలో మొదటి బహుమతిని వీ. నాగవేణి, రెండవ బహుమతిని పీ. శిరీష , మూడవ బహుమతిని కల్పనలు కైవసం చేసుకున్నారు. గెలుపొందిన వారికి నాయకులు కృష్ణయ్యగౌడ్ , వెంకటస్వామి, వెంకటేష్ గౌడ్, వెంకటేష్ , శంకర్‌గౌడ్ , నరసిం హరాజ్ గౌడ్ , వడ్డే చిన్న హనుమంతు, రఘు, ఆర్.ఎం.పీ సురేష్, అవినాష్ బహుమతులను ప్రదానం చేశారు. మండలంలోని బిజ్వార్ గ్రామంలో వివేకానంద జయంతిని ఘనంగా నిర్వహించారు.

రక్తదానం ..

మండలంలోని మల్లేపల్లి గ్రామంలో స్వామి వివేకానంద యూత్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దాదాపు 30 మంది యువకులు రక్తదాన శిబిరంలో పాల్గొన్నట్లు శక్తి ఫౌండేషన్ సభ్యులు స్వామి వివేకానంద యూత్ సభ్యులు తెలిపారు.

వివేకానంద జీవిత విశేషాలను
బాల్యం నుంచి విద్యార్థులకు అలవర్చాలి..


ఊట్కూర్ : వివేకనంద జీవిత విశేషాలను బాల్యం నుంచే విద్యార్థులకు అలవర్చాలని తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహ, సామాజిక సరసత విభాగ కన్వీనర్ నర్సింగప్ప అన్నారు. తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఊట్కూర్ శాఖ ఆధ్వర్యంలో వివేకానంద జయంతి సందర్భంగా ఊట్కూర్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశా లో కర్తవ్యబోధ్ దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో రుగ్మతలు తగ్గాలంటే మహనీయుల జీవితాలు సమాజానికి అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో తపస్ నాయకులు కృష్ణ, కర్ణాకర్, భాస్కర్, గోపాల్,

రణవీర్ కళాశాల అధ్యాపకులు బసయ్య, మంజునాథ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

యువతకు స్ఫూర్తి

స్వామి వివేకానంద యువతకు స్ఫూర్తి ప్రదాత అని నారాయణపేట జిల్లా డీసీసీ అధ్యక్షులు కే ప్రశాంత్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం మక్తల్ మండలంలోని జక్లేర్ యువజన సంఘం మక్తల్ లైన్స్ క్లబ్ బీమా సంస్థ ఆధ్వర్యంలో జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా వివేకనంద జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఘనంగా వివేకానంద జయంతి



మరికల్‌లో..



ఉండవల్లిలో..

నర్వ : నర్వ మండల మండల కేంద్రంతో పాటు మండలంలోని యాంకి, లంకాల, పెద్ద కడుమూర్ తదితర గ్రామాల్లో స్వామి వివేకానంద జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివేకానంద స్వామి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. నర్వ మండల కేంద్రంలో రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద కడ్మూర్ గ్రామ సర్పంచ్ శశిరేఖ జగన్మోహన్ రెడ్డి, నర్వ సింగిల్ విండో వైస్ చైర్మన్ లక్ష్మణ్, సుదర్శన్‌గౌడ్, సత్యం, మాసన్న, యాదేష్, వివేకానంద యూత్ సభ్యులు



నర్వలో..

మధు, శ్రీదర్, ఆనంద్, చాంద్ పాషా, రవి, లక్ష్మణ్, నాగరాజు గౌడ్, పరశురాం, రఫీ పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం ..

మరికల్ : వివేకానంద జయంతి సందర్భంగా మరికల్ పట్టణంలోని యువక మండలి ఆధ్వర్యంలో శుక్రవారం యువక మండలి భవనం వద్ద రక్తదాన శిబిరం నిర్వహించారు. మండలంలోని మాధవరం, పెద్ద చింతకుంట గ్రామాలలో స్వామి వివేకానంద విగ్రహం, చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పించారు.ఈ సందర్భంగా యువక మండలి అధ్యక్షులు పీ. రవికిరణ్ మాట్లాడుతూ వివేకానందుని ఆదర్శంగా తీసు కోవాలని, ప్రతి వ్యక్తి లక్ష్యం దిశగా ప్రయాణిస్తూ, సన్మార్గంలో నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మరికల్ సర్పంచి గోవర్ధన్, యువక మండలి ప్రధాన కార్యదర్శి కే రాఘవేందర్, కుసూరు రవికుమార్, దేవేందర్ గౌడ్, అశోక్ రెడ్డి, సంతోష్ కుమార్, తిరుపతయ్య టీచర్, అశోక్ యాదవ్, మాధవరం ఆంజనేయులు ముదిరాజ్ అధ్యాపకులు, గొల్ల రాజేష్, అనిల్ కుమార్ రెడ్డి, నరేష్ యాదవ్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ కేంద్రాలను పరిశీలించిన ఎమ్మెల్యే

ఊట్కూర్ : ఆధార్ కార్డు సమస్యలను తీర్చడానికి మక్తల్ పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆధార్ కేంద్రాలను మక్తల్ నియోజకవర్గ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి శుక్రవారం పరిశీలించారు. ప్రజలకు ఇంకేమైనా సమస్యలు ఎదురవుతున్నాయా అని ప్రజలతో అడిగి తెలుసుకున్నారు. నూతన ఆధార సెంటర్ నిర్వాహకులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

ఎమ్మెల్యే కలిసిన కాంగ్రెస్ నాయకులు



ఊట్కూర్ : మక్తల్ పట్టణంలో మక్తల్ నియోజవర్గ ఎమ్మెల్యే వాకిటిశ్రీహరిని ఆయన నివాసంలో ఊట్కూర్ మండల కాంగ్రెస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శబరిమలై ప్రసాదాలు ఎమ్మెల్యేను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు విఘ్నేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ యువ నాయకులు కొక్కు శంకర్ , కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు లింగం, కాంగ్రెస్ మండల నాయకులు మల్లెపల్లి అశోక్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

రంగవల్లులు సంప్రదాయనికి ప్రతీక



గట్టు : రంగవల్లులు మన సంప్రదాయనికి ప్రతీక అని ఐద్వా జిల్లా కార్యదర్శి నర్మదా అన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా జూనియర్ కాలేజీ గ్రౌండ్‌లో సీఐటీయూ కార్మిక సంఘం, అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా),ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి నర్మదా మాట్లాడారు. గెలుపొందిన విద్యార్థులకు జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ శశిధర్ రెడ్డి , అలాగే ఐద్వా జిల్లా కార్యదర్శి నర్మద చేతుల మీదుగా బహుమతులను ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి వీవీ నరసి ంహ, రాధిక , శ్రీజ, మహేష్, రంగస్వామి, రాజగోపాల్, రాజు విష్ణు, భారత్ మహేష్ పాల్గొన్నారు. మొదటి బహుమతిని నందిన్ని , రెండో బహుమతిని సరస్వతీ, మూడో బహుమతిని పవిత్ర , నాలుగో బహుమతిని అశ్విని , అయిదవ బహుమతిని సంజలాలు గెలుపొందారు. అలాగే పోటీలో పాల్గొన్న వారికీ తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు ఐలమ్మ పుస్తకంతో పాటు పెన్ను అందచేశారు.

పీఆర్‌టీయూటీఎస్ క్యాలెండర్ అందజేత

ఊట్కూర్ : మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్, తహసీల్దార్ కార్యాలయంలో నూతన సంవత్సరం పీఆర్‌టీయూటీఎస్ క్యాలెండర్, డైరీ తహసీల్దార్ శివ శ్రీనివాస్‌కు, కాంగ్రెస్ నాయకులు ఎల్కోటి నారాయణరెడ్డి కి అందజేశారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూటీఎస్ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎం లక్ష్మారెడ్డి , మండల అధ్యక్షుడు శ్రీనివాస్ , ప్రధాన కార్యదర్శి భాస్కర్ , ఆనంద్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలి : ఎస్సై

గట్టు : సంక్రాంతి సెలవులు రావడంతో పిల్లలను తల్లిదండ్రులు జాగ్రత్తగా చూసుకోవాలనిఎస్సై నందికర్ శుక్రవారం ఒక ప్రకటనలో సూచించారు. ఎంత పనిలో ఉన్నా సరే పిల్లలపై ఓ కన్నేసి ఉండాలని, పిల్లలు సెల్ఫీలు తీసుకోవడానికి జలపాతాల దగ్గరకు, మత్తడి పోస్తున్న చెరువులు దగ్గరకు, పారుతున్న కాలువల వద్దకు వెళ్లకూడదని హెచ్చరించారు. తల్లిదండ్రులు పిల్లలపై అప్రమత్తంగా వ్యవరించాలని సూచించారు. ప్రమాదాలు జరగక ముందే పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని అన్నారు.

అప్రమత్తంగా ఉండాలి : ఎస్సై కురుమయ్య

నర్వ : సంక్రాంతి పండుగ సందర్భంగా సొంత గ్రామాలకు వెళ్లే వారు స్థానిక పోలీస్‌స్టేషన్లో సమాచారం ఇవ్వాలని నర్వ మండలం ఎస్సై సీ కురుమయ్య సూచించారు. శుక్రవారం పోలీస్‌స్టేషన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎస్సై మాట్లాడుతూ మండలంలోని పలు గ్రామాల్లో జరిగే చోరీల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు గ్రామంలో,తమ కాలనీలలో సంచరించి నట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. కాలనీలలో, ఇంటి పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. దూర ప్రాంతాలకు వెళ్లే వారు వారి వివరాలను పోలీసులకు అందించినట్లయితే, ఆ వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేసుకుని ఊరెళ్లిన వారి ఇళ్లపై ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. తమ విలువైన వస్తువులను ఇంట్లో పెట్టకుండా తమతో పాటు తీసుకెళ్లాలని తెలిపారు. అలాగే టైమర్‌తో కూడిన లైట్లను ఇంట్లో అమర్చుకోవాలనీ,హోమ్ సెక్యూరిటీ సిస్టం ద్వారా ఇంటర్నెట్ అనుసంధానం ఉన్న మీ మొబైల్ నుంచే మీ ఇంటిని ఎక్కడి నుంచి అయినా ప్రత్యక్షంగా చూసుకునే వీలుంటుందని తెలిపారు. అనుమానాస్పద, గుర్తుతెలియని వ్యక్తుల కదలికలపై డయల్ 100 లేదా,ఎస్సై 87126 70410 కు సమాచారం ఇవ్వాలని కోరారు.

గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా అదనపు కలెక్టర్

జోగులాంబ గద్వాల : జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా బాధ్యతలను చేపట్టిన జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) అపూర్వ చౌహాన్ శుక్రవారం జోగులాంబ గద్వాల్ జిల్లా గ్రంథాలయ సంస్థలకు సంబంధించిన వ్యవహారాలు, విధులను నిర్వహించడానికి గ్రంథాలయ చైర్మన్‌గా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని, ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు పదవీ బాధ్యతలు చేపట్టానని , ఈ సందర్భంగా గ్రంథాలయ సంస్థల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు.

స్వామి వివేకానంద ఆదర్శాలు యువతకు ఆదర్శం కావాలి

నవ తెలంగాణ -నారాయణపేట టౌన్

పెడదారి పడుతున్న యువతకు వివేకానందుని ఆదర్శాలు ఎంతో అత్యవసరమని తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహ, పతాంజలి యోగ జిల్లా కన్వీనర్ సురేష్ కుమార్ అన్నారు.తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నారాయణపేట శాఖ ఆధ్వర్యంలో వివేకానంద జయంతి సందర్భంగా శుక్రవారం ప్రభుత్వ కళాశాల, శ్రీ వేద సరస్వతి కళాశాల యందు కర్తవ్యబోద్ దివాస్ కార్యక్రమంలో మాట్లాడుతూ వివేకానంద జీవిత విశేషాలను బాల్యం నుండే విద్యార్థులకు అలవర్చాలని దీని ద్వారా ఉత్తమ సమాజ నిర్మాణం జరుగుతుందని అన్నారు. దేశం కోసం ఎందరో దేశభక్తులు వివేకానందుని ఆదర్శంతో పోరాటం చేశారని అన్నారు.సమాజంలో రుగ్మతలు తగ్గాలంటే మహనీయుల జీవితాలు సమాజానికి అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రిన్సిపల్ రషీద్, ప్రిన్సిపల్ శేషమ్మ, వైస్ ప్రిన్సిపల్ భగవంతు రెడ్డి,అధ్యాపక బృందంతపస్ నాయకులు చంద్రకాంత్ చిన్ననరసింహులుతదితరులు పాల్గొన్నారు.

'వివేకానందుడు యువతకు ఆదర్శం'



నవతెలంగాణ-దోమ

వివేకానందుడు యువతకు ఆదర్శమని పలువురు అభిప్రాయ పడ్డారు. మండల పరిధిలోని అయినాపూర్‌లో వివేకానందుని 156వ జయంతి వేడుకలను గ్రామ యువత ఘనంగా జరుపుకొన్నారు. భారతదేశ ఖ్యాతి, సంప్రదాయాలను ప్రపంచ వ్యాప్తంగా చాటిచెప్పిన వ్యక్తి స్వామి వివేకానంద అని, భారతదేశంలోనూ, పాశ్చాత్య దేశాలలోనూ తన గురువు రామకృష్ణ పరమహంస పేరు మీదుగా రామకృష్ణ మిషన్, రామకృష్ణ మఠాలను స్థాపించి ఎందరో విద్యావంతులను సమాజసేవకు అంకితం చేశారన్నారు. మేకల గోవర్ధ న్ ముదిరాజ్, ఉపసర్పంచ్ బగ్గయ్య, మేకల బాబయ్య, తలారి వెంకట్ రాములు, ఆనంద్, పాండు, తెలుగు పాండు, వెంకటేష్, యాదయ్య, తిరుపతయ్య, నరసింహులు, మేకల ప్రవీణ్, పిల్లి, నరేష్, ఎండి.సలీం, శ్రీనివాస్, తిరుపతయ్య, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

ట్రాకర్ బోల్తాపడి వ్యక్తి మృతి







నవతెలంగాణ-నవాబుపేట్

ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తా పడి ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన మండల పరిధిలోని పులు మామిడి గ్రామంలో గురువారం సాయంత్రం చోటు చేసుకుంది. నవాబ్ పేట్ ఎస్సై భరత్ భూషణ్ కథనం మేరకు.. పులు మామి డి గ్రామానికి చెందిన దయాకర్ రెడ్డి (45) ట్రాక్టర్‌తో పొలం దున్నడానికి వెళ్తున్న సమయంలో రోడ్డు పక్కనే ఉన్నటువంటి గుంతలో ట్రాక్టర్ ప్రమాదవ శాత్తు ట్రాక్టర్ బోల్తా పడింది. ఈ ప్రమాదంలో టాక్టర్ నడుపుతున్న దయాకర్ రెడ్డి టాక్టర్ కింద పడిపోవడంతో అక్కడిక్కడే మృతి చెందాడు.మృత్యుడి అన్న సుధాకర్ రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై భరత్ భూషణ్ తెలిపారు.

ఊరెళ్తున్నారా.. భద్రత చర్యలు పాటించాలి

- కొత్తవారి కదలికలపై సమాచారం అందించాలి
- ఎస్ఐ మురళి..

మదనాపురం : సంక్రాంతి పండుగ సెలవులు ఉన్నందున సొంత ఊళ్లకు, దూర ప్రాంతాలకు వెళ్లే వారు అప్రమత్తంగా ఉండాలని అందుకు ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్ఐ మురళి తెలిపారు.శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజలకు పలు సూచనలు కల్పించారు.సంక్రాంతి పండుగ దృష్ట్యా చోరీలు జరగకుండా నియంత్రణ చర్యలు చేపట్టామన్నారు.దూర ప్రాంతాలకు వెళ్లేవారు తమ ఇంటి చిరునామా, ఫోన్ నెంబర్‌ను సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు తెలపాలని, వారి వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేసుకుని ఊర్లెళ్లిన వారి ఇళ్లపై నిఘాను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.వీలు ఐనంతగా ప్రజలు తమ కాలనీలు, ఇళ్లు, పరిసరాలు, అంగడి లో సీసీ కెమెరాలు అమర్చుకోవాలని గుర్తు చేశారు.ఊరు వెళ్తున్నప్పుడు పక్కింటివారికి చెప్పాలని,విలువైన వస్తువులను ఇంటిలో పెట్టరాదని,వస్తువుల సమాచారాన్ని,వ్యక్తిగత ఆర్థిక విషయాలను ఇతరులకు చెప్పకూడదని వెల్లడించారు.టైమర్‌తో కూడిన లైట్లను ఇంట్లో అమర్చితే హోమ్ సెక్యూరిటీ సిస్టం ద్వారా ఇంటర్నెట్ అనుసంధానం ఉన్న మీ మొబైల్ నుంచే మీ ఇంటిని ఎక్కడి నుంచి అయినా లైవ్ ప్రత్యక్షంగా చూసుకునే వీలుంటుందని సూచించారు.అనుమానిత వ్యక్తుల కదలికలను గమనించి, పోలీసులకు సమాచారం ఇవ్వాలని, కొత్త వ్యక్తుల కదలికలపై డయల్ 100 లేదా జిల్లా పోలీసు కంట్రోల్ రూమ్ నెంబర్ 8712670633 కు సమాచారం ఇవ్వాలని పిలుపునిచ్చారు.

వికలాంగుల క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ - మదనాపురం

వనపర్తి జిల్లాలోని వికలాంగుల 2024 సంవత్సర నూతన క్యాలెండర్ ని అధికారులు జిల్లా కేంద్రంలో ఆవిష్కరించినట్లు వికలాంగుల సంఘం జిల్లా కమిటి సభ్యులు కోటకొండ చెన్నయ్య తెలిపారు.మదనాపురం మండల విలేఖరులతో ఆయన శుక్రవారం మాట్లాడారు.వికలాంగుల హక్కుల కోసం అందరి సహకారంతో క్యాలెండర్ ని రూపొందించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు.ఆవిష్కరించిన వారిలో మహిళా శిశు సంక్షేమ శాఖ,వికలాంగుల అధికారి రామయ్య, సూపరింటిడెంట్ వర ప్రసాద్,వికలాంగుల హక్కుల జిల్లా అధ్యక్షుడు ప్రభు స్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్ సుందర్ రెడ్డి, జిల్లా కమిటి సభ్యులు శ్రీశైలం తదితరులు ఉన్నారు.

బదిలీపై వెళ్లిన డిప్యూటీ తహశీల్దార్ అశోక్

నవతెలంగాణ మదనాపురం

మదనాపురం మండల డిప్యూటీ తహశీల్దార్ గా విధులు నిర్వహించిన అశోక్ కుమార్ పాన్ గల్ మండలానికి బదిలీపై వెళ్లారు.శుక్రవారం రెవెన్యూ సిబ్బంది తహశీల్దార్ అబ్రహం లింకన్ ఆధ్వర్యంలో అశోక్ కుమార్ ను శాలువాలతో సత్కరించి వీడ్కోలు పలికారు.కార్యాలయంలో అందరూ కలిసి విధులు చేపట్టిన అంశాలపై నెమరు వేసుకొని చర్చించారు.కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ అమరుద్దీన్ సయ్యద్,ఆర్ఐ మాధవ్, రికార్డ్ అసిస్టెంట్ శాంతి,సర్వేయర్ సుచరిత, జూనియర్ అసిస్టెంట్ శ్రీవిద్య,సునీత,అనిత,శ్రీనివాసులు, రాజేష్,హరీష్,తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ పోటీలు ప్రారంభం

నవతెలంగాణ పెబ్బేరు

పెబ్బేరు మండల పరిధిలోని రంగాపూర్ గ్రామ యువకులు సంక్రాతి పండగను పురస్కరించుకొని నిర్వహిస్తున్న రంగాపూర్ ప్రీమియర్ లీగ్ ను నేడు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘరెడ్డి ప్రారంభించారు అనంతరం క్రిదాకారులను ఉద్దేశించి మాట్లాడుతు క్రీడాకారులు సమయస్ఫూర్తి తో ఆటలను ఆడాలని,క్రీడాల వల్ల మానసిక ఉల్లాసం కలుగుతుందని అన్నారు ఈ కార్యక్రమం లో రంగాపూర్ రాంచంద్ర రెడ్డి,జిల్లా యువజన నాయకులు రంజిత్ కుమార్,మండల నాయకులు దయాకర్ రెడ్డి,వెంకట్ రాములు,షకీల్, భరత్ రెడ్డి,యుగేందర్ రెడ్డి, మండల సెల్ నాయకులు వెంకటేష్,రాంరెడ్డి,భానుప్రకాష్ రెడ్డి, గ్రామ యువకులుపాల్గొన్నారు.

రైతు బీమా చెక్కు అందజేత

నవ తెలంగాణ-అలంపూర్

అలంపూర్ మండల పరిధిలోని బుక్కాపురం గ్రామానికి చెందిన దేవమ్మకు రైతు బీమా చెక్కును ఎమ్మెల్యే విజయుడు శుక్రవారం తెలంగాణ టూరిజం హోటల్ నందు అందజేశారు. దేవమ్మ భర్త మద్దిలేటి కొద్ది రోజుల క్రితం మరణించారని, వారి కుటుంబానికి రైతు బీమా పథకం ద్వారా ఐదు లక్షల రూపాయల చెక్కు రావడం జరిగిందని ఏఈఓ సాయిరాం తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మధుసూదన్ రెడ్డి, ఏఈఓ సాయిరాం, బిఆర్ఎస్ నాయకులు శ్రీనివాసరెడ్డి, శ్రీపతినాయుడు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

'అక్రమంగా ఇసుక తరలిస్తే చర్యలు తప్పవు'

కుల్కచర్ల : అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్ప వని ఎస్ఐ శ్రీశైలం హెచ్చరిం చారు. కుల్కచర్ల మండలం చాపలగూడెం గ్రామ సమీపంలో శుక్రవారం తెల్లవారు జామున పోలీసులకు ఇసుక ట్రాక్టర్ కనిపించిందని ఇసుక తరలింపుకు ఎలాంటి అనుమతి పత్రాలూ లేవని గుర్తించి ట్రాక్టర్‌ను పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శ్రీశైలం తెలిపారు. ఆయన మాట్లాడు తూ... చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

పూర్వవిద్యార్థుల అపూర్వ సమ్మేళనం

నవతెలంగాణ-తాండూరు

తాండూరు పట్టణ కేంద్రంలోని విద్యా భారతి స్కూల్ 2001-2002 పదవ తరగతి విద్యార్థుల పూర్వ విద్యా ర్థుల సమ్మేళనాన్ని దుర్గాగ్రాండ్ హోటల్లో ఘనంగా శుక్రవారం నిర్వహించారు. విద్యార్థులు తమ గురువులకు పాదపూజలు చేసి జ్ఞాపికలను అందజేసి పూలతో సన్మానించారు. 22 ఏండ్ల తరువాత ఉపాధ్యాయులు, మిత్ర బృందం కలుసుకోవడంతో తమ ఆనందానికి అవధులు లేవు. కార్యక్రమంలో విద్యాభారతి స్కూల్ ప్రధానోపాధ్యాయులు ప్రభు లింగం ఉపాధ్యా యులు పీఆర్‌టీయూ అధ్యక్షుడు నారాయణ గౌడ్, శ్రీనివాస్, భాస్కర్, ఉదయ్ కుమార్, హను మంతు ఉపాధ్యాయురాళ్లు మున్సిపల్ కౌన్సిలం శివ లీల, గం గమ్మ, స్వరూప గీత, ఉమా, చంద్ర కళ, శశి రేఖ,బన్నమ్మ పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి



- ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి

నవ తెలంగాణ కందనూలు

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తుందని నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ రాజేష్ అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో శుక్రవారం రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ రాజేష్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....విద్య వైద్యానికి ఈ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని, ఉపాధ్యాయుల సమస్యలన్నీ పరిష్కారం అవుతాయన్నారు.ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి తను కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు.భాషా పండితుల సమస్యల పరిష్కారానికై తమ వంతు కృషి చేయాలని రూప్ జిల్లా అధ్యక్షుడు విజయ్ కుమార్ సూచించగా అందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ఆర్ .యు. పి .పి జిల్లా అధ్యక్షులు విజయ్ కుమార్ , జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, అదేవిధంగా జిల్లా బాధ్యులు మండల బాధ్యులు ,హిందీ మరియు తెలుగు భాషా ఉపాధ్యాయులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ గౌడ్, తగిలి శ్రీనివాసులు, గౌస్ పాషా, రాజు నాయక్, షాకీర్, కురుమూర్తి, కిషోర్ కుమార్, మహిళా ఉపాధ్యాయులు శారద, శ్రీవిద్య, రాధాదేవి, అరుణ, సుజాత, అరుణ మొదలైన పండిత పరిషత్ సభ్యులు పాల్గొన్నారు.

పండుగ పూట ఎస్‌బీఐ బ్యాంకులో నో మనీ బోర్డు



- డబ్బుల కోసం ఖాతాదారుల ఇబ్బందులు
- పట్టించుకోని బ్యాంకు అధికారులు

నవతెలంగాణ-తాండూరు

తాండూరు పట్టణ కేంద్రంలోని ఎస్బీఐ మెయిన్ బ్రాంచ్‌లో పండుగ పూట డబ్బులు లేదని బ్యాంక్ అధికారులు బోర్డు పెట్టడంతో ఖాతాదారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. పండుగ పూట వరుసగా 3 రోజులు బ్యాంకుకు సెలవులు కావడంతో ఖాతాదారులు డబ్బుల కోసం క్యూ లైన్‌లో కట్టిన బ్యాంక్ అధికారులు మనీ లేదని చెప్పి నోమని బోర్డు పెట్టడంతో ఖాతాదారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తాండూరులోఎస్బీఐ మెయిన్ బ్రాంచ్‌లో పండుగ పూట డబ్బులు ఉంచకపోవడం ఏమిటని ఖాతాదారులు బ్యాంక్ అధికారులను నిలదీశారు. బ్యాంకు అధికారుల నిర్లక్ష్యం కారణంగానే ఖాతాలో ఉన్న డబ్బులను కూడా తీసుకోలేని పరిస్థితి ఏర్పడిందని ఎస్బీఐ బ్యాంకు ఖాతాదారులు ఆవేదన వ్యక్తం చేశారు. సంక్రాంతి పండుగ వస్తున్న సందర్భంగా బ్యాంకు అధికారులు ముందుగానే గమనించి ఖాతాదారులకు సరిపడు డబ్బు చెల్లించే విధంగా ముందస్తు చర్యలు తీసుకోవాల్సిన అధికారుల నిర్లక్ష్యం కారణంగానే ఖాతాదారులకు ఇబ్బందులు ఏర్పడ్డాయని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. ఖాతాదారుల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాల్సిన బ్యాంకు అధికారులు నో మనీ బోర్డు పెట్టి చేతులు దులుపుకున్నారని పలువురు ఖాతాదారులు బ్యాంకు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బ్యాంక్ అధికారుల నిర్లక్ష్యం కారణంగానే ప్రజలకు పండుగ పూట డబ్బులు అందలేదని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. పండుగ పూట డబ్బులు లేకపోతే ఎంత ఇబ్బందులు ఎదురయితాయో అందరికీ తెలుసన్నారు. బ్యాంక్ అధికారులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకొని ఖాతాదారులకు ఇకముందు ఇలాంటి సమస్య తలెత్తకుండా తగు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని స్థానిక అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలని సందర్భంగా ఖాతాదారులు డిమాండ్ చేశారు. బ్యాంకులో డబ్బులు ఇవ్వకపోవడంతో ఖాతాదారులు ఆగ్రహం వ్యక్తం చేశారు.బ్యాంక్ అధికారుల నిర్లక్ష్యంతోనే ఖాతాదారులకు డబ్బులు అందడం లేదు

డబ్బులు లేకుంటే ఎలా..-బ్యాంకు ఖాతాదారుడు బంటారం సుధాకర్

తాండూర్ పట్టణ కేంద్రంలోని ఎస్బీఐ మెయిన్ బ్రాంచ్ అధికారుల నిర్లక్ష్యంతోనే పండుగ పూట డబ్బులు అందలేదని ఆగ్రహం చేశారు. పండుగ పూట నో మనీ బోర్డు పెడితే ఎలా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఇక ముందు ఇలాంటి సందర్భాలు పునరావడం కాకుండా చూసుకోవాలన్నారు.

సంక్రాంతి సంబురాలు



- అలరించిన విద్యార్థుల వేషధారణలు

నవతెలంగాణ-తాండూరు

తాండూరు పట్టణంలోని కృష్ణవేణి కాన్సెప్ట్ స్కూల్‌లో శుక్రవారం సంక్రాంతి సంబురాలను ఘనంగా నిర్వహించారు. సం క్రాంతి సంప్రదాయాలను స్కూల్ విద్యార్థుల వేషధారణలు అల రించాయి. సంక్రాంతి పండగలో కనిపించే హరిదారులు, బసవ ణ్ణలు, భోగి మండలు, సంక్రాంతి గొబ్బెలతో ప్రదర్శలు ఆకర్షణం గా నిలిచాయి. పాఠశాలల ఆవరణలో విద్యార్థులు, టీచర్లు అంద మైన రంగవల్లులను తీర్చిదిద్దారు. విద్యార్థినిలు, మహిళ ఉపాధ్యా యులు సంక్రాంతి బొడ్డె మ్మల ఆట పాటలతో సందడి చేశారు. విద్యార్థు లు నృత్య ప్రదర్శనలు కూడా ఆకట్టుకున్నాయి. సంక్రాంతి పర్వదినం విశిష్టతను తెలుపుతూ విద్యార్థులు, టీచర్లు జరుపుకున్న సంబు రాలపై ప్రి న్సిపల్ ప్రశాంత్, డైరెక్టర్ సతీష్, యాజమాన్యం సభ్యులు అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తల్లి దండ్రులు విద్యా ర్థులు తదితరులు పాల్గొన్నారు.

ధరూరు : మండల పరిధిలోని కామాకేంద్రంలో ఘనంగా సంక్రాంతి సంబరాలు జరుపుకున్నారు. భోగి సంక్రాంతి కనుమ యొక్క విశిష్టతను గ్రామ పెద్దలు కు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామాలలో మహిళలు ముగ్గుల పోటీలు నిర్వహించారు. న్యాయ నిపుణులు పగడాకుల సువర్ణ. పద్మ. మేఘ ముగ్గుల పోటీలలో ఫస్ట్. సెకండ్ .థర్డ్ ప్రైజ్ గా ఎంపిక చేసి మహిళలకు బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు వివిధ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

చాదర్ అజ్మీర్ షరీఫ్‌కు బహూకరణ

నేడు 812 ఉర్స్ షరీఫ్

నవతెలంగాణ-కొడంగల్

భారతదేశ సుల్తాన్ హజ్రత్ ఖవాజా మొయి నుద్దీన్ చిస్తీ నేడు 812 ఉర్స్ షరీఫ్ సందర్భంగా కొడంగల్ మాజీ ఉపసర్పంచ్ సుల్తాన్ మొహియు ద్దీన్ ఘోషన్ పర్యవేక్షణలో మక్కా మసీదు కొడంగల్ నుండి శుక్రవారం ప్రార్థ న తర్వాత అజ్మీరీ సంగ్రీ (812) చాదర్ షరీఫ్‌ను ఈ సందర్భంగా అజ్మీర్ షరీ ఫ్‌కు పంపారు. మౌలానా హఫీజ్ ముహమ్మద్ అబ్దుల్ కరీం ఎలైట్ ఇమామ్, మక్కా మసీదు కొడంగల్ అబ్దుల్ ఖయ్యూమ్, ఖలీద్, చిస్తీ సయ్యద్, ఖైరత్ అ లీ, ఖాద్రీ సయ్యద్, ఇషాక్, పాషా, ముహమ్మద్, షబీర్, అలీ, ముహమ్మద్ ఖాదిర్. వాహిద్ రజా, అబ్దుల్ జబర్, హక్కానీ సయ్యద్, అబ్దుల్ రెహమాన్, మహమ్మద్ బాబు ఖురేషి, అబ్దుల్ ఖాదిర్, మహమ్మద్ హబీబ్, మహమ్మద్ అబ్దుల్ సత్తార్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి లక్ష్మీనర్సింహ్మా బ్రహ్మోత్సవాలు

- పలు ప్రాంతాల నుంచి భారీగా తరలిరానున్న భక్తులు
- కల్యాణోత్సవంలో పాల్గొననున్న ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే



నవతెలంగాణ - తిమ్మాజిపేట

తమ దేవదేవుడు నరసింహుడిని భక్తితో కొలిస్తే తాము కోరిన కోర్కెలు తీర్చే దేవుడనే నానుడి భక్తులలో ఉంది. అప్పాజిపల్లితో పాటు చుట్టు పక్కల గ్రామాల ప్రజలు లక్ష్మీనర్సింహుడు తమ ఇలవేల్పుగా కొలుస్తారు. స్వయంభూ లక్ష్మీనర్సింహస్వామి దేవాలయం మండలలోని తిమ్మాజిపేటకు 8 కి.మీ దూరంలో ఉన్న అప్పాజలిపల్లి గ్రామ సమీపంలో ఉన్న నర్సన్న గుట్టపై వెలిశారు. స్వామికి ప్రతి సంవత్సరం సంక్రాంతి పర్వదినం సందర్భంగా మూడు రోజులపాటు స్వామి వారి బ్రహోత్సవాలు నిర్వహిస్తారు. ఈ బ్రహోత్సవాలకు మండలంలోని పలు గ్రామాల ప్రజలు, నాగర్కర్నూల్ జిల్లాలోని భక్తులతో పాటు హైదరాబాద్, పలు ప్రాంతాలనుంచి భక్తులు తరలి వస్తారు. నర్సన్న గుట్టపై గత కొన్ని సంవత్సరాలుగా జరుగుతున్న స్వామి వారి కల్యాణోత్సవంలో ఆయా ప్రాంతాల ప్రజలు, గత రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. ఈ ఏడాది ఎమ్మెల్సీ కుచుకుల్ల దామోదర్ రెడ్డి, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుల్ల డాక్టర్ రాజేష్ రెడ్డి కల్యాణోత్సవానికి హాజరు కానున్నారు.

స్వామివారి చరిత్ర...

లక్ష్మీనర్సింహ్మాస్వామి హిరణ్యకశ్యపుడిని సంహరించిన అనంతరం ఇక్కడి గుట్టపై సేదదీరినట్లు చరిత్ర ఉంది. మొదట స్వామి వారిని సుమారు వంద



సంవత్సరాల క్రితం గ్రామానికి చెందిన జల్లి వంశస్తులలో ఒకరు పశువులు కాస్తు స్వామి వారు గుహలో ఉన్నట్లు గుర్తించి గ్రామంలో ఈ విషయం చెప్పడంతో అప్పటి నుంచి ఇప్పటి వరకు చిలుక వంశస్తులు స్వామి వారి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నారు. గుహలో ఉన్న స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు మొదట పాకుతూ వెళ్లాల్సి వచ్చేది. 40ఏళ్ల క్రీ.తం మాజీ సర్పంచ్ చిలుకవాసుదేవరెడ్డిచొరవతో జల్లి వంశస్తులు భారీ రాతిని చెక్కడంతో కొంత దారి ఏర్పడింది. గుట్టపై ఆలయం వద్ద విద్యుత్ సౌకర్యం కల్పించేందుకు ఆయన విద్యుత్ స్తంభం కోసం గుంత తీయించడం వల్ల నీరు ఉబికి వచ్చింది. దానినే గుండంగా మలిచారు. లక్ష్మీనర్సింహ భక్తులకు దర్శనమిస్తుండడంతో ఈ గుట్టను నర్సన్న గుట్టగా పిలుస్తున్నారు. ఇంతింతై వటుడింతై అన్న చందనంగా ఆలయ అభివృద్ధి జరుగుతుంది. నర్సన్న గుట్టపై పైకి కాలినడక దారికీ మెట్లు నిర్మించుటకు దాతలు లోటస్ ల్యాప్ స్కూల్ అధినేత ఏకుల మంజుల శ్రీనివాసరెడ్డి మెట్ల మార్గాన్ని నిర్మిచారు. 14న కల్యాణోత్సవం..లక్ష్మీనర్సింహస్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 13నుంచి 15 వరకు నిర్వహిస్తున్నట్లు దేవాలయ కమిటీ సభ్యులు తెలిపారు. 13న సుదర్శన హోమం, పల్లకీ సేవ, భజనలు, 14న స్వామివారి కల్యాణోత్సవం, సత్యనారాయణ స్వామి వ్రతం, అన్నదానం, రథోత్సవం,15న బండ్ల ఊరేగింపు, జాతర, ఉద్దాల కార్యక్రమాలు ఉంటాయని వారు తెలిపారు.14న కల్యాణోత్సవానికి ఎమ్మెల్యే దంపతులు స్వామి వారికి పట్టు వస్త్రాలుసమర్పించనున్నారు. గత ఏడాది కల్యాణోత్సవానికి 10వేల మంది భక్తులు వచ్చారు. గుట్టపైకి దారి ఏర్పాటు చేయడంతో ఈఏడాది కూడా భారీగా వస్తారని అంచనా. భక్తులకు ఈ సందర్భంగా సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తారు.

టీఎస్‌యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

- ఆవిష్కరించిన అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్
- ఆవిష్కరణలో పాల్గొన్న టీఎస్ యూటీఎఫ్ కొడంగల్ నాయకులు

నవతెలంగాణ-కొడంగల్

వికారాబాద్ జిల్లా కేంద్రంలో శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ చేతుల మీదుగా టీఎస్ యూటీ ఎఫ్ నాయకుల ఆధ్వర్యంలో టీఎస్ యూటీఎఫ్ క్యాలెం డర్‌ను శుక్రవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో కొడంగల్, దౌల్తాబాద్ టీఎస్ యూటీఎఫ్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణలో విద్యారంగ అభివృద్ధితో పాటు ఉపాధ్యా యుల సమస్యలను పరిష్కరించటంలో రాష్ట్ర ప్రభుత్వం ముందుంటుందన్నారు. ప్రభు త్వ పాఠశాలల అభివృద్ధికి ఉపాధ్యాయులు కృషి చేయాలని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తీర్ణత శాతం పెరిగిందని, ప్రయివేట్ పాఠశాలలకు ధీటుగా ఉపాధ్యాయులు బోధన చేయడంతో మంచి ఫలితాలు వస్తున్నాయని సంతోషం వ్యక్తం చేశారు. ఉద్యోగ ఉపాధ్యాయ సమస్య లను పరిష్కారం కోసం పోరాటంలో ముందుంటుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి ఉపాధ్యాయులు కృషి చేయాలని చెప్పారు. కొడంగల్ మండల అధ్యక్షులు బసప్ప, ప్రధాన కార్యదర్శి అశోక్ కుమార్, జిల్లా నాయకు లు నర్సింగ్, రాజరత్నం మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సంద ర్భంగా పెండింగ్‌లో ఉన్న మూడు కరువు భత్యం ప్రకటిం చాలని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఉత్తీర్ణ శాతం పెరిగిందని ప్రయివేట్ పాఠశాలలకు దీటుగా ఉపాధ్యాయుల బోధన చేయడంతో మంచి ఫలితాలు వస్తున్నాయన్నాయని అన్నారు. కార్యక్రమంలో టీఎస్ యూటీ ఎఫ్ దౌల్తాబాద్ మండల అధ్యక్షులు అనిల్ కుమార్, నర సింహులు తదితరులు పాల్గొన్నారు.

డీఎస్సీ 1998 క్వాలిఫైడ్ అభ్యర్థులకు ఉద్యోగాలు ఇప్పించండి

నవతెలంగాణ-కొడంగల్

డీఎస్సీ 1998 క్వాలిఫైడ్ అభ్యర్థులకు ఉద్యోగాలు ఇవ్వాలని కాడా ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డికి 1998 డీఎస్సీ క్వాలిఫైడ్ అభ్యర్థులు మెమో రండం అందించారు, కోడంగల్ లోని కాడ ప్రత్యేక అధికారి కార్యాలయంలో శుక్రవారం 1998 డీఎస్సీ క్వాలిఫైడ్ అభ్యర్థులు మెమోరండం అందించారు, ఈ సందర్భంగా 1998 డీఎస్సీ క్వాలిఫైడ్ యూనియన్ అధ్యక్షులు నరసిం హారె డ్డి, శైలజ కుమారి, నరసింహులు మాట్లాడుతూ 1998 డీఎస్సీ క్వా లిఫై అభ్యర్థులకు రాష్ట్ర ముఖ్యమంత్రి 2000 మందికి ఉద్యోగాలు ఇప్పిం చాలని విజ్ఞప్తి చేశారు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నిర్వహించిన డీఎస్సీ ఉపాధ్యా య నియమకాలలో అధికారులు అనేక అవకతవకలకు పాల్పడి అర్హులైన అభ్యర్థు లను నియామకం చేయకుండా అక్రమ మార్గాల ద్వారా కొంత మందిని నాన్ లోకల్ అభ్యర్థులను నియమించారన్నారు, 1998 నుం డి న్యాయ పోరాటం చేస్తూ ట్రిబ్యునల్, హైకోర్టు, సుప్రీంకోర్టులో విజయం సాధించిన కూడా గత ప్రభుత్వం ఉద్యోగాలు ఇవ్వకుండా అడ్డుకున్నార న్నారు, 1998 నోటిఫికేషన్ ఇచ్చిన విధంగా కాకుండా అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం వారికి ఇష్టం వచ్చిన విధంగా మార్పులు చేస్తూ నియామకాలు చేశారన్నారు, 1998 డీఎస్సీ లో మిగిలిన ఉపాధ్యాయ పోస్టులను కూడా అర్హులైన అభ్యర్థులు ఉన్న క్యారీ ఫార్వర్డ్ చేయడం నోటిఫికేషన్‌కు విరుద్ధం గా జరిగిందన్నారు. గత ముఖ్యమంత్రి అసెం బ్లీ సాక్షిగా 1998 డీఎస్సీ అభ్యర్థులకు ఉద్యోగాలు ఇస్తామని చెప్పి వాగ్దానం నెరవేర్చలేదన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 4567 మందికి యాన్‌టిఎస్ పద్ధతిలో ఉద్యోగాలు ఇచ్చి ఆదుకున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుతో 1998 డీ ఎస్సీ అభ్యర్థులన వారికి ఉద్యోగాలు కల్పించాలని రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి కోరారు.

కమ్యూనిస్టు పార్టీలు కాంగ్రెస్ కలిసికట్టుగా పనిచేయాలి

నవతెలంగాణ - కందనూలు

రాబోవు పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాద కులం మాదా బిజెపి దాని మిత్రపక్ష పార్టీలను ఓడించాలని దేశ ప్రజాస్వామ్యాన్ని లౌకికవాదాన్ని పరిరక్షించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కె సాంబశివరావు గారు పిలుపునిచ్చారు నేడిక్కడ నాగర్ కర్నూల్ జిల్లా సిపిఐ సమితి ఆధ్వర్యంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జిల్లా కార్యదర్శి ఎం బాల నరసింహ అధ్యక్షతన జరిగిన సిపిఐ అభినందన సభలో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఎమ్మెల్సీ కె దామోదర్ రెడ్డి నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కే రాజేశ్వర్ రెడ్డి గారితో కలిసి సాంబశివరావు నేడు ఇక్కడ ప్రసంగించారు ఈ సందర్భంగా కే సాంబశివరావు గారు కే దామోదర్ రెడ్డి గారు ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి గారు మాట్లాడుతూ గడచిన అసెంబ్లీ ఎన్నికలలో మీరు పార్టీలు వ్యక్తిగత ప్రయోజనాల కన్నా రాష్ట్రంలో పది సంవత్సరాలుగా సాగుతున్న నిర్బంధ నిరంకుశ పాలనను తుది ముట్టించాలని పట్టుదలతో పనిచేయని అందుకు ప్రజలు పెద్ద ఎత్తున సంపూర్ణ మద్దతు ప్రకటించారని దాని ఫలితమే నేడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని సాంబశివరావు తెలిపారు కమ్యూనిస్టులు పుట్టిందే పేద ప్రజల అవినీతి రాహిత కులమత ప్రాంత విద్వేషాలు లేని సమాజ సాధనకై మనిషి ఉన్నంతవరకు వాడికి కష్టం ఉన్నంతవరకు ఈ భూమ్మీద ఎర్రజెండా ఉంటుందని సాంబశివరావు అన్నారు. ఐదు పది సంవత్సరాలు అధికారం లేకపోతే కనుమరుగే రాజకీయ పార్టీల్ని ఎన్నో చూశాం కానీ ఎన్ని కష్టాలు వచ్చినా ఎన్ని నిర్బంధాలు వచ్చినా పేదవాడి పక్షాన నిలిచింది కమ్యూనిస్టులేనని ఆయన గుర్తు చేశారు నాగర్ కర్నూల్ జిల్లాలో కమ్యూనిస్టు పార్టీ సిపిఐ బలపరిచిన నాగర్ కర్నూల్ కొల్లాపూర్ అచ్చంపేట కల్వకుర్తి శాసనసభ సభ్యులను గెలిపించినందుకు జిల్లా ప్రజలకు రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ తరపున ఆయన కృతజ్ఞత తెలియజేశారు కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ నాగర్ కర్నూల్ లో ఈ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేల గెలుపులో రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ గెలుపులో సిపిఐ పార్టీ పాత్ర అమోఘమైనదని మేము ఎప్పటికీ మర్చిపోమని వారు పేరు ఉన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు హెచ్ ఆనంజి వార్ల వెంకటయ్య గారు కేశవులు గౌడ్ తెలంగాణ ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కవి గాయకుడు పల్లె నర్సింహ మహబూబ్నగర్ జిల్లా కార్యదర్శి బాలకృష్ణ గారు వనపర్తి జిల్లా కార్యదర్శి విజయ రాములు గారు నారాయణపేట జిల్లా కార్యదర్శి కొండన్నగారు జిల్లా కార్యవర్గ సభ్యులు తన్నీరు నరసింహ ఏఐటియుసి ఏఐవైఎఫ్ ఏఐఎస్ఎఫ్ మహిళా సమైక్య దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శివశంకర్ గారు బండి లక్ష్మీపతి గారు తప్పెట కిరణ్ గారు ప్రేమ్ కుమార్ గారు బీజ్జ శ్రీనివాస్ గారు మర్యాద వెంకటయ్య కే వెంకటమ మధు గౌడ్ కృష్ణాజి గారు కే శివకృష్ణ కొత్త రామస్వామి డి బాలమురళి నాయకులు పాల్గొన్నారు.